

# ఎల్లో సింగం
YELLOW SINGAM



డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 197 | పేజీలు 13 | వేల 4/- | బుధవారం 16 జూలై 2025


# చదువుకున్న యువతే దేశ భవిష్యత్తు

## - సీఎం చంద్రబాబు నాయుడు పిలుపు



దేశానికి మార్గదర్శకులు కావాలంటే... చదువుకున్న యువత రాజకీయాల్లోకి రావాలి. చట్టాలు చేసే శక్తి ప్రజాప్రతినిధుల వద్ద ఉంది, బ్యూరోక్రాట్ల వద్ద కాదు. ప్రజల జీవితాల్లో మార్పు తేవాలంటే ప్రభుత్వ విధానాల రూపకల్పనలో వివేకవంతమైన నాయకత్వం అవసరం.

- సీఎం నారా చంద్రబాబు నాయుడు

- చట్టాలు, పాలసీలు రూపొందించేది రాజకీయ నాయకులే.. బ్యూరోక్రాట్లు కాదు
- ఆర్థిక సంస్కరణల మార్గదర్శి పీవీ.. భారత అభివృద్ధికి బీజం
- వాజ్‌పేయితో కలిసి అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాం: చంద్రబాబు
- మోదీ నేతృత్వం భారత్‌కు ఊపు ఇచ్చింది.. రైట్ లీడర్ ఫర్ రైట్ టైమ్

>>>2లో..

- సంపద సృష్టించాలి, పేదలకు పంచాలి
- టెక్నాలజీతో ముందుకు సాగాలి
- స్మారక సభలో పీవీ కుటుంబానికి చంద్రబాబు గౌరవం
- మాజీ ప్రధాని పీవీ స్మారక ఉపన్యాస సదస్సులో సీఎం చంద్రబాబు నాయుడు

## సీమకు సజీవ జలసిరి

- హంద్రీనీవా విస్తరణతో శాశ్వత సాగు భద్రత
- వంద రోజుల్లో పూర్తి చేసిన ఫేజ్-1 కాలువ పనులు
- 3,850 క్యూసెక్కులకు సామర్థ్యం పెంపు
- జీడిపల్లి వరకూ నీటి ప్రవాహం
- 6 లక్షల ఎకరాలకు సాగునీరు.. 33 లక్షల మందికి తాగునీరు
- రూ.3,890 కోట్లతో ఫేజ్-1, 2 పనులు
- ఈ నెల 17న నీటి విడుదల

>>>3లో..

## ధ్వంసమైన ఆర్థిక వ్యవస్థకు గాడి పట్టిస్తున్నాం

- కేంద్రం నుంచి మరింత సాయం
- అమిత్ షాతో సీఎం చంద్రబాబు భేటీ
- ప్రాజెక్టులు, నిధులపై కీలక చర్చలు

>>>3లో..

- విభజన నష్టాలపై ప్రత్యేక నిధుల కోసం కేంద్రానికి వినతులు
- పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై ప్రస్తావన
- రాయలసీమకు మిగులు జలాల వినియోగం
- గోదావరి మిగులు జలాలపై ఏపీ హక్కు స్పష్టం చేసిన సీఎం
- నీతి ఆయోగ్ సభ్యుడు వి.కె. సారస్వత్, ఢిల్లీ మెట్రో రైల్ ఎండీతోనూ సీఎం సమావేశం



రాష్ట్ర అభివృద్ధి, ఆర్థిక పునరుద్ధరణపై కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో సీఎం చంద్రబాబు కీలక చర్చలు జరిపారు. ప్రాజెక్టులకు నిధుల కేటాయింపు, రాయలసీమకు మిగులు జలాల తరలింపు, పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టులపై కేంద్ర సహకారం కోరారు. నీతి ఆయోగ్, మెట్రో రైల్ అధికారులతో కూడా భవిష్యత్ ప్రణాళికలపై సమావేశమయ్యారు.

## పాఠశాల విద్యకు సాంకేతిక శక్తి.. స్కిల్‌తో అభివృద్ధి



- గ్యారంటీడ్ ఎఫ్‌ఎల్‌ఎన్‌తో బేసిక్ స్కిల్స్ బలోపేతం
- ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికకు పారదర్శక విధానం
- ప్రతి హైస్కూల్‌కు ఇంటర్నెట్, కంప్యూటర్ ల్యాబ్
- స్టెమ్ టింకరింగ్‌తో స్కూళ్లలో ఆవిష్కరణలకు దోహదం
- హైస్కూల్ ప్లస్‌ను బలోపేతం చేసేందుకు ప్రత్యేక దృష్టి
- ఇంటర్మీడియట్ అడ్మిషన్లపై సమగ్ర సమీక్ష

>>>4లో..

- అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని సమర్థంగా అమలు చేయండి
- పాఠశాలల కోసం స్పోర్ట్స్ కిట్లు, పోటీతత్వ అభివృద్ధి
- ఉపాధ్యాయులతో విద్యా మార్గసూచిని నిజం చేద్దాం
- ప్రాథమిక నైపుణ్యాల నుంచి డిజిటల్ హైస్కూల్స్ దాకా ప్రత్యేక శ్రద్ధ
- పాఠశాల, ఇంటర్మీడియట్ విద్యపై సమీక్షలో మంత్రి లోకేష్ ఆదేశం




# చదువుకున్న యువతే దేశ భవిష్యత్తు

## - సీఎం చంద్రబాబు నాయుడు పిలుపు



- చట్టాలు, పాలసీలు రూపొందించేది రాజకీయ నాయకులే.. బ్యూరోక్రాట్లు కాదు
- ఆర్థిక సంస్కరణల మార్గదర్శి పీవీ.. భారత అభివృద్ధికి బీజం
- వాజ్‌పేయితో కలిసి అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాం: చంద్రబాబు
- మోదీ నేతృత్వం భారత్‌కు ఊపు ఇచ్చింది.. రైట్ లీడర్ ఫర్ రైట్ టైమ్
- సంపద సృష్టించాలి, పేదలకు పంచాలి
- టెక్నాలజీతో ముందుకు సాగాలి
- స్మారక సభలో పీవీ కుటుంబానికి చంద్రబాబు గౌరవం
- మాజీ ప్రధాని పీవీ స్మారక ఉపన్యాస సదస్సులో సీఎం చంద్రబాబు నాయుడు

**ఢిల్లీ, జూలై 15(ఎల్లో సింగం):**

చదువుకున్న యువత రాజకీయాల్లోకి రావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ఢిల్లీలోని భారత ప్రధానుల మ్యూజియం, లైబ్రరీ ప్రాంగణంలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు స్మారకోపన్యాస సదస్సు జరిగింది. ద లైఫ్ అండ్ లెగసీ ఆఫ్ పీవీ నరసింహారావు పేరుతో కేంద్ర సాంస్కృతిక శాఖ ఈ సదస్సు నిర్వహించింది. ఇప్పటి వరకు ఐదుగురు మాజీ ప్రధానులకు సంబంధించిన స్మారకోపన్యాస సదస్సులు నిర్వహించిన కేంద్ర సాంస్కృతిక శాఖ... ఆరో సదస్సుగా పీవీ నరసింహారావు స్మారకోపన్యాస సదస్సు నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "రాజకీయాల్లోకి యువత రావాల్సిన అవసరం ఉంది. చదువుకున్న యువత రాజకీయాల విషయంలో విముఖత ప్రదర్శిస్తున్నారు. ఇది సరైనది కాదు. నేను యువకులైన మంచి రాజకీయ నేతల గురించి వెతుకుతున్నాను. యువత అంతా ఆల్ ఇండియా సర్వీసెస్.. బిజినెస్.. మంచి ఉద్యోగం.. మంచి కెరీర్ అంటున్నారు. కానీ మంచి ఉద్దేశ్యాలు... మంచి భావాలు కలిగిన యువత రాజకీయాల్లోకి రావాలి... అప్పుడే దేశానికి మంచి లీడర్షిప్ వస్తుంది. పబ్లిక్ పాలసీలు రూపొందించేది రాజకీయ నాయకులే.. బ్యూరోక్రాట్లు కాదు. ప్రజలకు మంచి చేసేలా విధానాలు రూపకల్పన చేయాలంటే రాజకీయ నేతల వల్లనే సాధ్యం. ఈ విషయాన్ని యువతరం గుర్తుంచుకోవాలి. టీడీపీ దేశంలోనే యంగెస్ట్ పార్టీ.. టీడీపీలో చాలా మంది యువకులు.. చదువుకున్న వారు ప్రజా ప్రతినిధులుగా ఉన్నారు." అని చంద్రబాబు చెప్పారు.

### పీవీ తెచ్చిన సంస్కరణలు దేశానికి మేలు మలుపు

"పీవీ గొప్ప రాజనీతిజ్ఞుడు, దూరదృష్టి గల నాయకుడు. పీవీ తెలుగు బిడ్డ అని చెప్పుకోవడానికి తెలుగు వాళ్లు చాలా గర్వపడతారు. పీవీ మన దేశ భవిష్యత్తును ఓ కీలక మలుపు తిప్పిన నాయకుడు. 17 భాషల్లో ప్రావీణ్యం కలిగిన పండితుడు. ఇప్పుడు హిందీ భాష ఎందుకు అనే చర్చను కొందరు తెరమీదకు తెస్తున్నారు. భారతదేశం ఎదుర్కొంటున్న సామాజిక, రాజకీయ, ఆర్థిక సమస్యలను అర్థం చేసుకున్న పీవీ లాంటి నాయకులు చాలా తక్కువ మంది ఉన్నారు. 1991 వరకు భారతదేశం సోషలిస్టు మోడల్‌ను అనుసరించింది. "లైసెన్స్ రాజ్"గా పిలవబడే నియంత్రణలు వ్యాపారాల అభివృద్ధికి అడ్డుపడ్డాయి. విదేశీ పెట్టుబడులు చాలా తక్కువగా ఉండేవి. ఆర్థిక వృద్ధి రేటు సంవత్సరానికి 3-4% మాత్రమే. 1991లో భారత్ తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంది. విదేశీ మారక ద్రవ్య నిల్వలు రికార్డు స్థాయిలో పడిపోయాయి. చమురు దిగుమతులకు ఇబ్బందులు కలిగేవి. దేశపు బంగారాన్ని తాక్టటు పెట్టాల్సిన పరిస్థితి. ఈ సంక్షోభాన్ని అవకాశంగా మలచిన నాయకుడు పీవీ. మెజారిటీ లేకున్నా.. తన రాజకీయ చతురతతో అన్ని పార్టీలను ఒప్పించి పీవీ  సంస్కరణలను తెచ్చారు. లైసెన్స్ రాజ్ అరాచకాలకు పీవీ ముగింపు పలికారు. విదేశీ పెట్టుబడులకు బాటలు వేశారు. దిగుమతులపై సుంకాలు తగ్గించి, పన్ను విధానాలను సరళతరం చేసి, బహిరంగ మార్కెట్‌ను తెరిచారు. దీంతో భారతదేశం బలమైన ఆర్థిక వ్యవస్థగా ఎదిగింది. ఆర్థిక సంక్షోభం నుంచి దేశం గట్టెక్కింది. చక్కటి పాలసీలు తెచ్చి అమలు చేస్తే.. మంచి మార్పులు వస్తాయి. పీవీ ఆ పనిని సమర్థవంతంగా నిర్వహించారు. చైనాలో డెంగ్ జియాపింగ్ ఆర్థిక సంస్కరణలు తెచ్చారు. పీవీ భారతదేశంలో ఆర్థిక సంస్కరణలు చేపట్టారు. ఓ విధంగా చెప్పాలంటే పీవీని ఇండియా డెంగ్ జియా పింగ్ అని చెప్పొచ్చు." అని ముఖ్యమంత్రి అన్నారు.

### అటల్‌తో కలిశాం... అభివృద్ధి చేశాం...

"చాలామంది ప్రధానులతో కలిసి పని చేశాను...సంకీర్ణ ప్రభుత్వాలలో కీలక భాగస్వామిగా ఉన్నాను. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి మౌలిక వసతుల అభివృద్ధికి, టెలికాం విప్లవానికి బలం ఇచ్చారు. వాజ్‌పేయితో పని చేయడం అదృష్టం. హైవేలు, ఐటి పార్కులు, ఎగుమతుల ప్రోత్సాహానికి చర్యలు తీసుకున్నారు. 1995లో నేను ఏపీలో రెండో తరం ఆర్థిక సంస్కరణలు తెచ్చాను. నేషనల్ హైవేల అభివృద్ధిపై నాటి ప్రధాని వాజ్ పేయితో చర్చించాను. చాలా దారుణమైన పరిస్థితుల్లో అప్పట్లో రోడ్లు ఉండేవి. దీనికి ఓ విధానాన్ని రూపొందించాం. పైలెట్ ప్రాజెక్టుగా నెల్లూరు-చెన్నై నేషనల్ హైవే ప్రాజెక్టు చేపట్టాం. ఆ తర్వాత స్వర్ణ చతుర్భుజి ప్రాజెక్టు తెచ్చాం. అలాగే టెలీ కమ్యూనికేషన్ల రంగంలోనూ విప్లవాత్మక మార్పులకు నాటి ప్రధాని వాజ్‌పేయి నేతృత్వంలో శ్రీకారం చుట్టాం." అని ముఖ్యమంత్రి చెప్పారు.

### రైట్ టైమ్.. రైట్ లీడర్..

"2014లో దేశానికి ఓ మలుపు వచ్చింది. ప్రధాని నరేంద్ర మోదీ డిజిటల్ ఇండియా, మేకిన్ ఇండియా, స్టార్టప్ ఇండియా ఆత్మనిర్భర్ భారత్ వంటి కార్యక్రమాలను ప్రారంభించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం ధైర్యంగా, లక్ష్యంతో ముందుకు సాగుతోంది. 2028 నాటికి జర్మనీని దాటి భారత దేశం ఆర్థిక వ్యవస్థలో మూడో స్థానానికి చేరనుంది. ఆర్థిక స్థిరత్వం, జాతియతా భావం పెంపొందడం, అంతర్జాతీయంగా భారతదేశానికి గౌరవం దక్కడం వంటివి మోదీ నాయకత్వంలో సాధ్యమయ్యాయి. ప్రపంచ బ్యాంక్ లెక్కల ప్రకారం గత దశాబ్దంలో 17 కోట్ల మందికిపైగా ప్రజలు తీవ్రమైన పేదరికం నుండి బయటపడ్డారు ఆపరేషన్ సింధూర్ ద్వారా మోదీ టెర్రరిస్టులకు ధీటుగా సమాధానం చెప్పారు. ఇండియా సత్తా చాటారు. పబ్లిక్ పాలసీలు ప్రజల కోసం తేవాలి. నరేంద్ర మోదీ తెస్తున్న సంస్కరణలు ప్రజల కోసం.. ప్రజల మధ్య అసమానతలు తగ్గించేలా ఉన్నాయి. రైట్ లీడర్.. రైట్ టైమ్.. రైట్ ప్లేసులో ఉన్నారు. మోదీ సారథ్యంలో వివిధ రంగాల్లో భారతదేశం ప్రపంచంలో అగ్ర భాగాన నిలుస్తోంది. సంస్కరణలు తేవడం ద్వారా పీవీ దేశానికి దిశ చూపారు. వాజ్‌పేయి బలమైన పునాదులు వేశారు. మోదీ దేశానికి ఊపు ఇచ్చారు." అని చంద్రబాబు చెప్పారు.

### మంచి చేసేవారినే ఎన్నుకోవాలి...

"ప్రజలు... యువత అన్ని కోణాల్లో ఆలోచించాలి. వారి ఆలోచన ఎప్పుడూ దేశాభివృద్ధి దిశగానే ఉండాలి. నేను చాలామంది నేతలను చూశాను. రాజకీయ నేతల్లో దూరదృష్టి కలవారు ఉన్నారు. సమర్థులు ఉన్నారు.. విధ్వంసకారులూ ఉన్నారు. ఎవరిని నమ్మాలి.. ఎవర్ని ఎన్నుకోవాలి.. భారతదేశ అభివృద్ధి కోసం ఎవరికి సహకరించాలనే దానిపై అందరూ ఆలోచన చేయాలి. స్మార్ట్ వర్క్ చేయాలి.. టెక్నాలజీ అందుబాటులోకి వచ్చింది. క్వాంటం మిషన్ కేంద్రం ప్రారంభించింది. సిలికాన్ వ్యాలీ అమెరికాకు ఉంది.. మనకు క్వాంటం వ్యాలీ ఎందుకు ఉండకూడదనే ఉద్దేశ్యంతో క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేస్తున్నాం. సంపద సృష్టించాలి.. దాన్ని పేదలకు పంచాలి. ప్రపంచంలో మన దేశానికి ప్రత్యేకత ఉంది. మన సంస్కృతి మన గొప్పదనాన్ని చాటుతుంది.' అని ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో భారత ప్రధానుల మ్యూజియం, లైబ్రరీ కమిటీ ఛైర్మన్ సహా ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబును సన్మానించేందుకు పీవీ కుమారుడు, మనవడు వేదిక మీదకు రాగా.. తనకు కాదని.. మీకే సన్మానం చేయాలంటూ చంద్రబాబు వారికి శాలువాలు కప్పి సత్కరించారు.


## విలేకరులు కావలెను..

"ఎల్లో సింగం" తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాలకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్, అన్ని నియోజకవర్గాలకు ఆర్.సి ఇంచార్జ్ లు మరియు అన్ని మండలాలకు యంగ్ అండ్ డైనమిక్ రిపోర్టర్లు కావలెను..

చంద్రబాబు.. ఈ పేరు వింటేనే మనకు గుర్తొచ్చేది ఓ విజన్. ఓ నాయకుడిగా దూరదృష్టితో ఎప్పుడూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేలా నిరంతరం పరితపిస్తూ శ్రమిస్తుంటారు. ఆయనో విజనరీ లీడర్. అనుక్షణం కష్టపడే తత్వం ఆయన సొంతం. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. జాతీయ రాజకీయాల్లోనూ ఆయనకంటూ ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఇది కాదనలేని సత్యం. ఏడు పదుల వయస్సులోనూ అలుపెరుగని రాజకీయ నాయకుడు ఆయన. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం ఆయన నడుస్తున్న బాట అందరికీ మేలుకొలుపు. చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోనీ కొత్తగా కొలువుతీరిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, ప్రజలకు అందిస్తున్న పథకాలు ఎప్పటికప్పుడు "ఎల్లో సింగం" దినపత్రిక మీకు అందించబడుతుంది.. రాష్ట్ర ప్రభుత్వానికి మా వంతు బాధ్యతగా రాష్ట్ర మంత్రి మండలి తీసుకునే నిర్ణయాలు, ప్రభుత్వ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేసి ఆ పథకాలపై వారికి అవగాహన కల్పించి ప్రభుత్వంపై మంచి ఉద్దేశం కలిగించే విధంగా "ఎల్లో సింగం"  ముందుకు వెళుతుంది. చంద్రబాబు నాయుడు గారి ఆశయాలు, ఆలోచనలు అనుగుణంగా మన రాష్ట్ర అభివృద్ధి కోసం "ఎల్లో సింగం" తో కలిసి ముందుకు వెళ్లాలనుకునే ఆసక్తి ఉన్న యువతీ, యువకులు మా దినపత్రికలో జాయిన్ అవ్వగలరు...

నిజాలను నిర్భయంగా వెలికితీసి, ప్రజలకు ప్రభుత్వానికి వారధిలాగా పనిచేసి, జర్నలిజం విలువలను కాపాడుతూ, తెలుగు ప్రజల లోగిళ్లలో, తెలుగు ప్రజల కోసం జర్నలిస్టుల గుండె చప్పుడుగా అమరావతి కేంద్రంగా దిగ్విజయంగా ప్రచురితమవుతున్న "ఎల్లో సింగం" దినపత్రిక కు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు, ఆర్.సి. ఇన్చార్జ్ లు మరియు అన్ని మండలా లకు యంగ్ అండ్ డైనమిక్ రిపోర్టర్లు కావలెను.

**మీరు పంపవలసినవి:**

1. బయోడేటా 2. ఆధార్ కార్డ్ 3. పాస్పోర్ట్ ఫోటో
4. గతంలో మీరు పని చేసినచో ఐడి కార్డ్

మీ వివరాలను ఈ క్రింది వాట్సప్ కు పంపగలరు: 99490 93032
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 99490 93032
మీ వివరాలను ఈ క్రింది మెయిల్ కు పంపగలరు..
Email Id: yellowsingamcbn@gmail.com
Website : https://www.yellowsingam.com

# ధ్వంసమైన ఆర్థిక వ్యవస్థకు గాడి పట్టిస్తున్నాం

- కేంద్రం నుంచి మరింత సాయం
- అమిత్ షాతో సీఎం చంద్రబాబు భేటీ
- ప్రాజెక్టులు, నిధులపై కీలక చర్చలు
- విభజన నష్టాలపై ప్రత్యేక నిధుల కోసం కేంద్రానికి వినతులు
- పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై ప్రస్తావన
- రాయలసీమకు మిగులు జలాల వినియోగం
- గోదావరి మిగులు జలాలపై ఏపీ హక్కు స్పష్టం చేసిన సీఎం
- నీతి ఆయోగ్ సభ్యుడు వి.కె. సారస్వత్, ఢిల్లీ మెట్రో రైల్ ఎండీతోనూ సీఎం సమావేశం




**ఢిల్లీ, జూలై 15(ఎల్లో సింగం):**

కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. రాష్ట్ర ప్రాజెక్టులు, నిధులపై ఇరువురు నేతలు చర్చించారు. ముందుగా మాజీ కేంద్ర మంత్రి టీడీపీ సీనియర్ నేత అశోక్ గజపతి రాజును గవర్నర్ గా నియమించడంపై హోం మంత్రికి, కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోదీకి సీఎం ధన్యవాదాలు తెలియచేశారు. అనంతరం రాష్ట్రానికి చెందిన పలు అంశాలపై అమిత్ షాతో ముఖ్యమంత్రి చర్చలు జరిపారు. రాష్ట్రంలో వివిధ ప్రాజెక్టులకు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థిక సాయం అందించే అంశాలపై సీఎం హోం మంత్రికి వివరించారు. గత ఏడాదిగా క్లిష్టమైన పరిస్థితుల్లో రాష్ట్రానికి అండగా నిలిచినందుకు ధన్యవాదాలు తెలియచేసిన ముఖ్యమంత్రి కేంద్ర సహకారంతో ధ్వంసమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నామని తెలియచేశారు. అయితే ఇప్పటికీ ఆర్థిక వనరుల పరంగా తీవ్రమైన కొరతను ఎదుర్కొంటున్న ఏపీకి కేంద్రం నుంచి మరింతగా సహకారం అందించే అంశాన్ని సీఎం ప్రత్యేకంగా ప్రస్తావించారు. విభజన వల్ల ఏపీ ఎదుర్కొన్న ఆర్థిక నష్టాన్ని పరిగణనలోకి తీసుకుని నిధుల కేటాయింపులు చేసేలా చూడాలని 16వ ఆర్థిక సంఘానికి నివేదించామని అమిత్ షాకు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. అలాగే రాష్ట్రంలోని కరవు ప్రాంతాలకు నీటిని తరలించేందుకు కీలకమైన పోలవరం – బనకచర్ల లింక్ ప్రాజెక్టు అంశాన్ని కూడా సీఎం ప్రస్తావించారు. పోలవరం నుంచి కర్నూలు జిల్లా బనకచర్ల రెగ్యులేటర్ వరకూ 200 టీఎంసీల వరద నీటిని తరలించేలా ఈ లింక్ ప్రాజెక్టు ప్రతిపాదించినట్లు తెలిపారు. అనుసంధాన ప్రాజెక్టు పూర్తి అయితే కరవు పీడిత రాయలసీమ ప్రాంతానికి దక్కే ఫలితాలను అమిత్ షాకు సీఎం చంద్రబాబు వివరించారు. గోదావరి నదిలో ఎగువ, దిగువ రాష్ట్రాల నీటి అవసరాలు తీర్చిన తర్వాత కూడా 90 నుంచి 120 రోజుల మిగులు జలాలు ఉంటాయని ముఖ్యమంత్రి తెలిపారు. నదీ ప్రవాహ మార్గంలో చివరి రాష్ట్రంగా గోదావరి మిగులు జలాలను పూర్తిగా వినియోగించుకునే హక్కు ఏపీకి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు హోం మంత్రికి తెలియచేశారు. అంతకుముందు ఢిల్లీలోని ముఖ్యమంత్రి నివాసంలో నీతి ఆయోగ్ సభ్యులు వి.కె. సారస్వత్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయ్యారు. రాష్ట్రంలో ఎరో స్పేస్, డిఫెన్స్ పరిశ్రమల ఏర్పాటుపై సారస్వత్ తో ముఖ్యమంత్రి చర్చించారు. రాయలసీమ ప్రాంతంలో డిఫెన్స్ పరిశ్రమల ఏర్పాటు కోసం ప్రభుత్వం ప్రణాళికలు చేస్తోందని ఈ పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న అనుకూలతలు ఆ రంగంలో పరిశ్రమలు, పెట్టుబడులు సాధించేందుకు అనుసరించాల్సిన అంశాలపై ఇరువురూ చర్చించారు. అనంతరం ఢిల్లీ మెట్రో రైల్ ఎండి వికాస్ కూడా ముఖ్యమంత్రిని కలిశారు. విశాఖ, విజయవాడ నగరాల్లో మెట్రో నిర్మాణంపై సహకారంపై చర్చించారు.

# సీమకు జలసిరులు

## - రేపు నీటి విడుదల చేయనున్న సీఎం చంద్రబాబు

- హంద్రీనీవా విస్తరణతో శాశ్వత సాగు భద్రత
- వంద రోజుల్లో పూర్తి చేసిన ఫేజ్-1 కాలువ పనులు
- 3,850 క్యూసెక్కులకు సామర్థ్యం పెంపు
- జీడిపల్లి వరకూ నీటి ప్రవాహం
- 6 లక్షల ఎకరాలకు సాగునీరు.. 33 లక్షల మందికి తాగునీరు
- రూ.3,890 కోట్లతో ఫేజ్-1, 2 పనులు





**అమరావతి, జూలై 15(ఎల్లో సింగం):**

కూటమి ప్రభుత్వం చొరవ, వేగవంతమైన నిర్ణయాలు రాయలసీమకు జలసిరులు తెచ్చాయి. హంద్రీనీవా ఫేజ్–1 కాలువల విస్తరణ పనులు పూర్తి కావటంతో సీమ జిల్లాలు సస్యశ్యామలం కానున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ నెల 17వ తేదీన నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం మల్యాల పంపింగ్ స్టేషన్ వద్ద విస్తరణ పూర్తైన హంద్రీనీవా కాలువకు నీటిని విడుదల చేయనున్నారు. ముందు ప్రకటించినట్టుగానే వంద రోజుల్లో ఈ కాలువ విస్తరణ పనుల లక్ష్యాన్ని కూటమి ప్రభుత్వం పూర్తి చేసింది. రూ.696 కోట్లతో చేపట్టిన ఈ విస్తరణ పనులతో హంద్రీనీవా ఫేజ్ 1 కాలువ ప్రవాహ సామర్థ్యం 3850 క్యూసెక్కులకు పెరిగింది. రాయలసీమకు తాగు, సాగునీరివ్వాలన్న సంకల్పంతో రోజువారీ టార్గెట్లు పెట్టి మరీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఫేజ్ 1, ఫేజ్ 2 కాలువ పనుల్ని పరుగులు పెట్టించారు. ప్రస్తుతం ఫేజ్ 1 కాలువ విస్తరణ పనులతో అదనంగా 1600 క్యూసెక్కుల మేర నీటిని తరలించేందుకు అవకాశం కలిగింది. దీంతో జీడిపల్లి రిజర్వాయర్‌ను పూర్తి సామర్థ్యంతో నీటిని నింపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. తద్వారా కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాల్లో ఆయకట్టుకు సాగునీరు, 33 లక్షల మంది ప్రజలకు దాహార్తిని తీర్చేలా కూటమి ప్రభుత్వం ఈ ప్రాజెక్టును శరవేగంగా పూర్తి చేసింది. మల్యాల నుంచి జీడిపల్లి వరకూ 216 కిలోమీటర్ల మేర హంద్రీనీవా కాలువ విస్తరణ పనులు పూర్తి కావటంతో జీడిపల్లి, కృష్ణగిరి, పత్తికొండ, గాజులదిన్నె సహా స్థానికంగా రాయలసీమ జిల్లాల్లోని చెరువులను కూడా నీటితో నింపనున్నారు. దీంతో సీమ జిల్లాల్లో భూగర్భజలాలు గణనీయంగా పెరిగేందుకు ఆస్కారం కలిగింది.

### 12 ఏళ్ల తర్వాత మళ్లీ 40 టీఎంసీలు

గతంలో హంద్రీనీవా ఫేజ్ 1 కాలువ పూర్తి సామర్థ్యం 2,200 క్యూసెక్కులు మాత్రమే ఉండటంతో ఇప్పటి వరకూ 1–2 సార్లు మాత్రమే వరద సమయంలో 40 టీఎంసీల నీటిని వినియోగించుకున్న పరిస్థితి. ప్రస్తుతం కాలువల సామర్థ్యం 3,850 క్యూసెక్కులకు పెరగటంతో ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం మేరకు 40 టీఎంసీల వరద జలాలను ఈ ఏడాదిలో రాయలసీమ జిల్లాలకు వినియోగించుకునే అవకాశం కలగనుంది. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు శరవేగంగా హంద్రీనీవా కాలువ ఫేజ్ 1 విస్తరణ పనుల్ని జలవనరుల శాఖ పూర్తి చేసింది. నెలకు దాదాపు 4.27 టీఎంసీల చొప్పున నాలుగు నెలల వరద కాలంలో అదనంగా 17.10 టీఎంసీల నీటిని తీసుకునేందుకు అవకాశం ఈ విస్తరణ పనుల ద్వారా కలిగింది. దీంతో హెచ్ఎన్ఎస్ఎస్ ప్రాజెక్టుకు కేటాయించిన 40 టీఎంసీల నీరు కర్నూలు, అనంతపురం, చిత్తూరు, కడప జిల్లాల తాగు, సాగునీటి కష్టాల్ని తీర్చనున్నాయి. హెచ్ఎన్ఎస్ఎస్ ఫేజ్ 1 ద్వారా నంద్యాల జిల్లాలో 2906 ఎకరాలు, కర్నూలు జిల్లాలో 77,094 ఎకరాలు, అనంతపురం జిల్లాలో 1,18,000 ఎకరాల ఆయకట్టుకు నీరు అందనుంది. ఫేజ్ 2 ప్రాజెక్టులో భాగంగా అనంతపురం జిల్లాలో మరో 2.27 లక్షల ఎకరాలు, కడప జిల్లాలో 37,500 ఎకరాలు, చిత్తూరు జిల్లాలో 1.40 లక్షల ఎకరాల మేర ఆయకట్టుకు నీరు అందనుంది. మొత్తంగా ఫేజ్ 1, ఫేజ్ 2 ద్వారా 6 లక్షల పైచిలుకు ఎకరాలకు సాగునీరు, 33 లక్షల మందికి తాగునీరు అందనుంది.

### కూటమి వచ్చాకే మళ్లీ హంద్రీనీవా పనులు

2014–19లో రూ.4,317 కోట్లకు పాలనానుమతులు ఇచ్చిన అప్పటి టీడీపీ ప్రభుత్వం హంద్రీనీవా కాలువల విస్తరణ పనుల్ని 47 శాత మేర పూర్తి చేసింది. 2019 నుంచి 24 వరకూ గత ప్రభుత్వం ఆ పనుల వైపు కన్నెత్తి కూడా చూడలేదు. మళ్లీ కూటమి ప్రభుత్వం వచ్చాక హంద్రీనీవా ఫేజ్ 1 ప్రధాన కాలువ పనుల్లో కదలిక వచ్చింది. 2025 ఏప్రిల్ లో మొదలైన విస్తరణ పనులు కేవలం వంద రోజుల్లో పూర్తి అయ్యాయి. తదుపరి ఫేజ్– 2 పనుల్ని కూడా ఈ నెలాఖరుకు పూర్తి చేసి పుంగనూరు, కుప్పంలోని చివరి ఆయకట్టుకూ నీళ్లు ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. దీని కోసం మొత్తం రూ.3,890 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేస్తోంది.

# పాఠశాల విద్యకు సాంకేతిక శక్తి.. స్కిల్‌తో అభివృద్ధి

## - గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్‌తో బేసిక్ స్కిల్స్ బలోపేతం

- ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికకు పారదర్శక విధానం
- ప్రతి హైస్కూల్‌కు ఇంటర్నెట్, కంప్యూటర్ ల్యాబ్
- స్టెమ్ టింకరింగ్‌తో స్కూళ్లలో ఆవిష్కరణలకు దోహదం
- హైస్కూల్ ప్లస్‌ను బలోపేతం చేసేందుకు ప్రత్యేక దృష్టి
- ఇంటర్మీడియట్ అడ్మిషన్లపై సమగ్ర సమీక్ష
- అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని సమర్థంగా అమలు చేయండి
- పాఠశాలల కోసం స్పోర్ట్స్ కిట్లు, పోటీతత్వ అభివృద్ధి
- ఉపాధ్యాయులతో విద్యా మార్గసూచిని నిజం చేద్దాం
- ప్రాథమిక నైపుణ్యాల నుంచి డిజిటల్ హైస్కూల్స్ దాకా ప్రత్యేక శ్రద్ధ
- పాఠశాల, ఇంటర్మీడియట్ విద్యపై సమీక్షలో మంత్రి నారా లోకేష్ ఆదేశం



**ఉండవల్లి, జూలై 15(ఎల్లో సింగం)**: ఉపాధ్యాయుల సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థి అభ్యసన సామర్థ్యాల పెంపునకు గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్(ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ) కార్యక్రమం చేపట్టాలని విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో పాఠశాల విద్య, సమగ్ర శిక్ష, ఇంటర్మీడియట్ విద్య ఉన్నతాధికారులతో మంత్రి సమీక్షించారు. స్కూల్ ఎన్ రోల్ మెంట్ డ్రైవ్ ద్వారా ఇప్పటి వరకు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలపై అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అసెంబ్లీలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రతిపాదించిన విధంగా గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమ వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. విద్యార్థి ప్రాథమిక స్థాయిలోనే గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని చేపట్టాలని ఆదేశించారు. ఇటీవల విడుదల చేసిన పరాక్ సర్వేలో జిల్లా స్థాయి ర్యాంకులను, రాష్ట్రస్థాయి ర్యాంకులను మెరుగుపర్చేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అకడమిక్ ఫోరమ్‌లను బలోపేతం చేసి, ఉపాధ్యాయులను ప్రేరేపించడం ద్వారా అభ్యసన ఫలితాలు మెరుగుపర్చాలని సూచించారు.

### పారదర్శకంగా ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక

సెప్టెంబర్ 5న ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికను అత్యున్నత ప్రమాణాలతో పారదర్శకంగా చేపట్టాలి. ప్రతి హైస్కూల్‌కి ఇంటర్నెట్ సదుపాయం కల్పించడంతో పాటు కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటుచేయాలని ఈ సందర్భంగా మంత్రి ఆదేశించారు. బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్‌ను పునర్ వ్యవస్థీకరించి నిపుణులను భాగస్వామ్యం చేయాలని, త్వరలోనే బోర్డ్ మీటింగ్ నిర్వహించాలని ఆదేశించారు. అటల్ టింకరింగ్ ల్యాబ్స్(ఏటీఎల్) ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సమర్థవంతంగా స్టెమ్(ఎస్‌టీఈఎం) యాక్టివిటీస్ చేపట్టాలని ఆదేశించారు.

### హైస్కూల్ ప్లస్ వ్యవస్థ బలోపేతానికి చర్యలు

రాష్ట్రంలో హైస్కూల్ ప్లస్‌ల పనితీరుపై సమగ్రంగా చర్చించారు. హైస్కూల్ ప్లస్ వ్యవస్థ బలోపేతానికి చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ప్రవేశాలపై మంత్రి ఆరా తీశారు. అక్షర ఆంధ్ర(అఆ) కార్యక్రమాన్ని సమర్థంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

అనంతరం సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలకు పంపిణీ చేయనున్న స్పోర్ట్స్ కిట్ ను మంత్రి పరిశీలించారు. విద్యార్థుల్లో పోటీతత్వం పెంపొందించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, పాఠశాల విద్య కమిషనర్ విజయరామరాజు, సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరక్టర్ బి.శ్రీనివాసరావు, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కృతికా శుక్లా తదితరులు పాల్గొన్నారు











# వేగమే ఆయుధం.. అవకాశాల ఆవిర్భావం!

### - ఐటీ, ఎలక్ట్రానిక్స్, డాటా సెంటర్ రంగాల్లో 10 లక్షల ఉద్యోగాలు లక్ష్యం



- పెట్టుబడులే లక్ష్యం.. లక్షల ఉద్యోగాల దిశగా ముందడుగు
- టీసీఎస్, కాగ్నిజెంట్ కోసం భూకేటాయింపు పూర్తి
- త్వరితగతిన కార్యకలాపాలు ప్రారంభించండి
- త్వరలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభం
- డ్రోన్ సిటీ, క్వాంటమ్ వ్యాలీ: అభివృద్ధికి ఆధునిక ఐటీ మెరుగులు
- మరింత సులభతరంగా మనమిత్ర సేవలు
- ప్రజలకు మరింత చేరువగా సర్టిఫికెట్ సేవలు
- ప్రతి స్కూల్‌కు ఇంటర్నెట్, ప్రతి పౌరుడికి డిజిటల్ సేవలు
- అధికారులతో సమీక్షలో మంత్రి నారా లోకేష్

**ఉండవల్లి, జూలై 15(ఎల్లో సింగం):**

రాబోయే నాలుగేళ్లలో ఐటి, ఎలక్ట్రానిక్స్, డేటా సెంటర్లు, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్స్ (జీసీసీ) ద్వారా 10లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా అధికార యంత్రాంగం పనిచేయాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. ఐటి, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజిఎస్ శాఖల ఉన్నతాధికారులతో ఉండవల్లి నివాసంలో మంత్రి లోకేష్ మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.... రాష్ట్రంలో ఐటి, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలు, జీసీసీలు, డేటాసెంటర్ల ఏర్పాటుకు ఇప్పటివరకు 95 ప్రముఖ సంస్థలు లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయని, ఆ సంస్థలు త్వరితగతిన తమ యూనిట్లను ఏర్పాటుచేయడానికి అవసరమైన అనుమతులు, ఇతర సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ప్రతిష్టాత్మక సంస్థలైన టీసీఎస్, కాగ్నిజెంట్ సంస్థలకు విశాఖలో ఇప్పటికే భూకేటాయింపులు పూర్తిచేశామని అధికారులు తెలిపగా.. ఆ సంస్థలు సాధ్యమైనంత త్వరగా కార్యకలాపాలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ఇటీవల తమ బెంగళూరు పర్యటనలో జీసీసీల ఏర్పాటుకు ఎఎన్ఎస్ఆర్, సత్వ సంస్థలు ఎంఓయులు కుదుర్చుకున్నాయని, ఈ రెండింటి ద్వారానే యువతకు 35వేల ఉద్యోగాలు రానున్నాయని మంత్రి చెప్పారు. ఎంఓయులు చేసుకున్న సంస్థలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ యూనిట్లు ఏర్పాటు చేసేలా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. రాష్ట్రానికి వచ్చే చిన్న సంస్థల కోసం 26 జిల్లా కేంద్రాల్లో కో వర్కింగ్ స్పేస్ సిద్ధం చేయాలని సూచించారు.

**త్వరలోనే రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్**

రాష్ట్రంలో నవీన ఆవిష్కరణలు, స్టార్టప్‌ల ప్రోత్సాహానికి తలపెట్టిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ను త్వరలోనే ప్రారంభించనున్నట్లు మంత్రి లోకేష్ తెలిపారు. దీంతోపాటే విశాఖ, రాజమహేంద్రవరం, విజయవాడ, తిరుపతి, అనంతపురంలో ప్రాంతీయ స్పోక్స్ కేంద్రాలను కూడా ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అమరావతి క్వాంటమ్ వ్యాలీకి సంబంధించి టీసీఎస్, ఎల్ అండ్ టి, ఐబీఎంల భాగస్వామ్యంతో కంపెనీ ఏర్పాటైందని, ఇందుకు అవసరమైన మౌలిక సదుపాయాలపై అధికారులు దృష్టిసారించాలని అన్నారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లులో 400 ఎకరాల్లో నిర్మించతలపెట్టిన డ్రోన్ సిటీని ఏడాదిలోగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని, ఇందుకు అవసరమైన ఎకో సిస్టమ్ కల్పించాలని అధికారులను ఆదేశించారు. బుడమేరు వరదల సమయంలో డ్రోన్ల సేవలు ఎంతగానో ఉపకరించాయని, వ్యవసాయం, పోలీసింగ్, వాతావరణం తదితర శాఖల్లో డ్రోన్ల వినియోగంపై నెలకో జిల్లాలో ఈవెంట్లు నిర్వహించి ప్రజలను చైతన్యపర్చాలని సూచించారు.

**మనమిత్ర సేవలు విస్తృతపర్చండి**

పౌరసేవల్లో సరికొత్త అధ్యాయాన్ని సృష్టించిన మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ సేవలను మరింత విస్తృత ప్రచాలని అధికారులను మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. మొత్తం 702 సేవలకు 535 సేవలను ఇప్పటికే మనమిత్ర ద్వారా అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. విద్యార్థులు తమకు అవసరమైన సర్టిఫికెట్ల కోసం రెవిన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగే విధానానికి చెక్ పెట్టాలని, కులధృవీకరణ పత్రంతో సహా విద్యాసంబంధిత అన్నిరకాల సర్టిఫికెట్లు బ్లాక్ చైన్‌తో అనుసంధానం చేసి మనమిత్ర ద్వారా సులభతరంగా పత్రాలు అందించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. రాష్ట్రంలోని 45వేల ప్రభుత్వపాఠశాలల్లో ప్రతిస్కూలుకు ఇంటర్నెట్ కనెక్టివిటీ ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, రాజమండ్రి వంటి ఎయిర్ పోర్టుల్లో అంతరాయం లేని ఫోన్ కనెక్టివిటీ ఉండేలా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్, ఐటి అండ్ సి స్పెషల్ సెక్రటరీ సుందర్, ఎపిఐఐసి ఎండి అభిషిక్త్ కిషోర్, ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డు సిఇఓ సాయికాంత్ వర్మ, ఆర్టీజిఎస్ సిఓ ప్రకార్ జైన్, ఎపిటిఎస్ ఎండి సూర్యతేజ, తదితరులు పాల్గొన్నారు.

# పెట్టుబడులు ఆకర్షించే తీరు ఇదీ!

### - మంత్రి లోకేష్‌పై కర్ణాటక ఎంపీ తేజశ్వీ సూర్య ప్రశంసలు

**అమరావతి, జూలై 15(ఎల్లో సింగం):**

ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో పెట్టుబడుల ఆకర్షణకు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ చేపడుతున్న వినూత్న చర్యలు దేశవ్యాప్తంగా ప్రశంసలందుకుంటున్నాయి. తాజాగా, కర్ణాటకలోని బీజేపీ యువ నాయకుడు, బెంగళూరు దక్షిణ లోక్‌సభ సభ్యుడు తేజస్వీ సూర్య మంత్రి లోకేష్‌కు తన అభినందనలు తెలిపారు. రాష్ట్రాన్ని పెట్టుబడులకు అనువైన కేంద్రంగా మార్చేందుకు లోకేష్ ప్రదర్శిస్తున్న నైతిక నిబద్ధత, ఆలోచనాత్మకతకు తేజస్వీ సూర్య ప్రశంసలు కురిపించారు.

తాజాగా జరిగిన బెంగుళూరు టెక్ మీట్ సందర్భంగా ఇద్దరూ ముఖాముఖీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ రాష్ట్రంలో ఐటీ, డాటాసెంటర్, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల (జీసీసీఎస్) ఏర్పాటుకు తీసుకుంటున్న చర్యలపై వివరణ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పారదర్శక విధానాలు, వేగవంతమైన అనుమతుల మంజూరు ప్రక్రియ, మౌలిక వసతుల కల్పన ౨ అన్నింటినీ తేజస్వీ సూర్య విశేషంగా ప్రశంసించారు.

పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొచ్చే విధానం లోకేష్‌గారి దృష్టికోణం నుంచి చాలా స్పష్టంగా కనిపిస్తోంది. యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే విషయంలో ఆయన చూపుతున్న దృక్పథం ఆదర్శంగా నిలుస్తుంది, అని తేజస్వీ సూర్య వ్యాఖ్యానించారు.

రాష్ట్రానికి వచ్చిన ప్రముఖ సంస్థలు – టీసీఎస్, కాగ్నిజెంట్, ఎఎన్ఎస్ఆర్, సత్వ వంటి కంపెనీలు – త్వరలో తమ యూనిట్లను ప్రారంభించనున్న నేపథ్యంలో, ఆంధ్రప్రదేశ్ ఐటీ రంగానికి మంచి రోజులు దగ్గర్లోనే ఉన్నాయని నేతలు విశ్వసిస్తున్నారు.

అంతేగాక, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్, డిస్ట్రిక్ట్ లెవెల్‌కో వర్కింగ్ స్పేస్‌లు, డ్రోన్ సిటీ, క్వాంటమ్ వ్యాలీ వంటి ప్రాజెక్టులు రాష్ట్రానికి టెక్నాలజీ కేంద్రంగా గుర్తింపు తీసుకువస్తాయని తేజస్వీ అభిప్రాయపడ్డారు.

# స్కిల్‌తో సొంత భవిష్యత్

### సెప్టెంబర్ 1న నైపుణ్యం పోర్టల్.. యువతకు ఉద్యోగ భద్రతకు భరోసా

- విదేశీ ఉపాధికి ప్రత్యేక మార్గదర్శకాలు
- జాబ్ మేళాల కోసం నియోజకవర్గ వారీగా ప్రణాళిక
- డిస్ట్రిక్ట్ స్కిల్ ఆఫీసర్లకు కొత్త బాధ్యతలు
- ఓంక్యాప్ ద్వారా విదేశీ ఉద్యోగాలకు శిక్షణ
- థాయ్‌లాండ్ మోసాలకు గట్టి స్పందన
- హెల్ప్‌లైన్, వాట్సాప్‌తో సత్వర సహాయం
- యువత - పరిశ్రమల మధ్య నూతన బ్రిడ్జ్
- నైపుణ్యం ద్వారానే స్థిరమైన ఉపాధి
- స్మార్ట్ స్కిల్లింగ్‌కి స్మార్ట్ పాలసీ
- నైపుణ్య విభాగంపై సమీక్షలో మంత్రి నారా లోకేష్ ఆదేశాలు



**ఉండవల్లి, జూలై 15(ఎల్లో సింగం):**

యువత, పరిశ్రమలను అనుసంధానించేలా కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న నైపుణ్యం పోర్టల్ ను ఆగష్టు నాటికి పూర్తిచేసి సెప్టెంబర్ 1న ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో నైపుణ్యాభివృద్ధి శాఖ అధికారులతో మంత్రి సమీక్షించారు. డిస్ట్రిక్ట్ ఎంప్లాయింట్ ఆఫీసర్ ను డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ అండ్ స్కిల్ ఆఫీసర్ గా మార్చి.. వారి ఆధ్వర్యంలో జాబ్ మేళాలు, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. సీఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గంలో 3 నెలలకు ఒకసారి జాబ్ మేళాలు నిర్వహిస్తున్న తీరును అధికారులు మంత్రికి వివరించారు. నైపుణ్య శిక్షణ ద్వారా విదేశాల్లో మెరుగైన ఉపాధి అవకాశాలను ఓంక్యాప్ ద్వారా కల్పించాలని ఈ సందర్భంగా మంత్రి ఆదేశించారు. అదేవిధంగా ఉపాధి కోసం విదేశాలకు వెళ్తున్న వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వారికి తగిన సహాయక మార్గదర్శకాలను రూపొందించాలని ఆదేశించారు. వారికి ఏమైనా ఇబ్బందులు తలెత్తితే హెల్ప్ లైన్ నెంబర్ 0863-2340678, లేదా వాట్సాప్ నెంబర్ 8500027678ను సంప్రదించాలని సూచించారు. ఇటీవల థాయ్ ల్యాండ్ లో ఉద్యోగాల పేరుతో ఏజెన్సీల చేతిలో మోసపోయిన వారిని ఓంక్యాప్, ఎన్ఆర్ టి ద్వారా స్వదేశానికి రప్పించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో నైపుణ్యాభివృద్ధి, శిక్షణ విభాగం కార్యదర్శి కోన శశిధర్, ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఎండీ, సీఈవో జి.గణేష్ కుమార్, కాలేజి ఎడ్యుకేషన్ డైరెక్టర్ నారాయణ భరత్ గుప్తా, ఇంటర్నేషనల్ స్కిల్లింగ్ అండ్ మొబిలిటీ అడ్వైజర్ సీత శర్మ, ఏపీఎస్ఎస్ డీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.రఘు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని అడ్డుకొనేందుకు ప్రణాళికాబద్ధంగా అలజడి సృష్టిస్తున్న వైసీపీ




**అవనిగడ్డలి జులై 15::ఎల్లో సింగం న్యూస్**

రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధిని అడ్డుకునేందుకే వైసీపీ ప్రణాళికాబద్ధంగా అలజడి సృష్టించే ప్రయత్నం చేస్తోందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు, అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం నేత బొబ్బా గోవర్ధన్ లు అన్నారు.. మంగళవారం అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో కనపర్తి శ్రీనివాసరావు, బొబ్బా గోవర్ధన్ లు మాట్లాడుతూ గడచిన వారం రోజులుగా మాజీ మంత్రి పేర్ని నాని చేస్తున్న రెచ్చగొట్టే వ్యాఖ్యలను ఖండించారు.. పేర్ని నాని పిచ్చిపట్టిన కుక్కలా మొరుగుతూ ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో అలజడి సృష్టించే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పిచ్చిపట్టిన వాడిలా జిల్లా అంతటా తిరుగుతూ చంద్రబాబు నాయుడు వయస్సు గురించి పచ్చి పచ్చి మాటలు మాట్లాడుతున్నారని, ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని లేకుంటే చెప్పు దెబ్బలు తగులుతాయని హెచ్చరించారు.. గడచిన సంవత్సర కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో రాష్ట్రంలో పెట్టుబడుల వరద కొనసాగుతోందని, గడచిన అయిదేళ్ల వైసీపీ పాలనలో ఆశలు కోల్పోయిన యువత నేడు తమ భవిష్యత్ గురించి ధీమాగా ఉన్నారని అన్నారు.. రాష్ట్రంలో పెరుగుతున్న పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు చూసి ఓర్వలేక జగన్ రెడ్డి ప్రాంతానికి ఒక సైకోను రంగంలోకి దింపి అలజడులు చెలరేగేలా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను అయితే అరె ఒరే అంటూ ఇష్టారీతిన మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలకు చెందాల్సిన రేషన్ బియ్యాన్ని దిగమింగిన దొంగ పేర్ని నానీ అని, కోర్టుకు వెళ్లి నాట్ టు అరెస్టు ఆర్డర్ తెచ్చుకొని దమ్ముంటే అరెస్టు చేసుకోవాలని మాట్లాడటం విడ్డూరమని, సంతలో తన్ని సందులో కాళ్ళు పట్టుకున్న చందంగా పేర్ని నాని వ్యవహారం ఉందని అన్నారు., రాష్ట్రానికి పెట్టుబడులు వస్తే ఎవరైనా సంతోషిస్తారని, అలాంటిది బిట్స్ ఫిలానీ వంటి సంస్థ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తే సామాజిక మాధ్యమాల్లో వైసీపీ ఆ పెట్టుబడులు అడ్డుకోవడానికి విష ప్రచారం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇలాంటి వారిని ప్రజలు మళ్లీ లేవకుండా పార్టీని భూస్థాపితం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. కొడాలి నానీని, తనను సంవత్సం గడుస్తున్నా అరెస్టు చేయలేక పోయారంటూ పేర్ని మాట్లాడటం హాస్యాస్పదమని, అరెస్టు అయ్యేందుకు అంత తొందర ఎందుకని, చట్టప్రకారం పట్ట పగలే ఆ సరదా ప్రభుత్వం తీరుస్తుందని, మీలా అర్ధరాత్రి గోడలు దూకి నిరాధారమైన ఆరోపణలతో అరెస్టులు చేసే ప్రభుత్వం ఇది కాదని పరోక్షంగా హెచ్చరించారు.. ప్రజలు ఇలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## బడుగు, బలహీన వర్గాల నిరంతర శ్రామికులు సజ్జ చంద్రమౌళి :ఎమ్మెల్యే శ్రీ మద్దులూరి మాలకొండయ్య





బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం శ్రమించిన మహనీయులు సజ్జా చంద్రమౌళి అని ఎమ్మెల్యే శ్రీ మద్దులూరి మాలకొండయ్య గారు అన్నారు. మంగళవారం పట్టణంలోని గడియార స్తంభం కూడలిలో మాజీ ఎమ్మెల్యే సజ్జ చంద్రమౌళి 98వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అవగ్రహానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే శ్రీ మద్దులూరి మాలకొండయ్య గారు ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ వైద్య పరంగాను, సామాజిక పరంగా గాను సేవా దృక్పథంతో వ్యక్తిగత జీవితాన్ని సైతం విడనాడి ప్రజలకు తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నతులు చంద్రమౌళి అని ఎమ్మెల్యే అన్నారు.. ప్రగడ కోటయ్య తరువాత చేనేత రంగానికి అత్యంత ప్రాధాన్యత కల్పిస్తూ వారి సమస్యల పరిష్కారంలో నిత్య శ్రామికులుగా చంద్రమౌళి మిగిలారని వివరించారు. అటువంటి మహనీయుల ఆశ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వివరించారు. చంద్రమౌళి స్ఫూర్తితోనే ఆయన కుటుంబీకులు డా.రవీంద్ర, హ్యాండ్లూమ్ చైర్మన్ సజ్జ హేమలత సమాజ సేవలో కొనసాగుతుండటం అభినందనీయమన్నారు.కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతవరపు జనార్ధన్, టిడిపి కూటమి నాయకులు ప్రజాసంఘాల నేతలు చంద్రమౌళి అభిమానులు పాల్గొన్నారు

## గవర్నర్ స్థానానికే వన్నెతెచ్చే గొప్ప వ్యక్తి అశోక్ గజపతి రాజు

**- ఏసీనియర్ నాయకుడికి సముచిత గౌరవం దక్కేలా చేసిన టీడీపీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు**

**- ఎన్డీఏ ప్రభుత్వం సమర్థుడైన వ్యక్తిని సరైన స్థానానికి ఎంపిక చేయడం తెలుగుజాతికే గర్వకారణం**

**- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్రశేఖర్ రావు**



**విజయనగరం తేదీ:15ఎల్లోసింగంప్రతినిధి**

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ కేంద్రమంత్రి, మాజీ పార్లమెంట్ సభ్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు ను గోవా రాష్ట్ర గవ ర్నర్ గా నియమించ డం చాలా ఆనందంగా ఉందని రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్రశేఖర్ రావు అన్నారు.మంగళవారం విజయనగరం అశోక్ గజపతి రాజు బంగళాలో కలిసి దుస్సాల్వ కప్పి అభినందించారు అనంతరం ఎల్లో సింగం ప్రతినిధితో మాట్లాడారు. ఈసందర్భంగా రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ సీనియర్ నాయకుడి కి సముచిత స్థానం దక్కడంలో కీలక భూమిక పోషించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి ప్రత్యేక అభినందనలు తెలియ జేస్తున్నట్లు తెలిపారు. మోదీ నాయకత్వం లోని ఎన్డీఏ ప్రభుత్వం సమర్థుడైన వ్యక్తిని సరైన స్థానానికి ఎంపిక చేయడం నిజంగా తెలుగు జాతికే గర్వకారణ మని అన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ మంత్రివర్గంలో ఎక్సైజ్, వాణిజ్యశాఖ మంత్రిగా, చంద్రబాబు క్యాబినెట్ లో ఆర్థిక, రెవెన్యూ మంత్రిగా, మోదీ హాయాంలోనే కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రిగా పనిచేసిన గొప్ప అనుభవజ్ఞుడు అశోక్ గజపతిరాజు అని చెప్పారు.36 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంతో పాటు, వ్యక్తిగత జీవితంలో నూ ప్రజాసేవకే ప్రాధాన్యమిచ్చిన మానవతా వాది. పూసపాటి రాజ వంశీయుల పేరు ప్రతిష్ఠలు, గౌరవమర్యాదలు మరింత ఇనుమడించేలా వారి పూర్వీకులు చేపట్టిన ప్రతి కార్యాన్ని నేటికీ నిర్విరామంగా కొనసాగిస్తున్న గొప్ప వ్యక్తి అని చంద్రశేఖర్ రావు తెలిపారు.తనకున్న అనుభవం ప్రజా సమస్యలు, పరిపాలనపై ఉన్న అవగాహనతో అశోక్ గజపతిరాజు గవర్నర్ పదవికే వన్నె తీసుకొస్తారనడం ఎంత మాత్రం అతిశయోక్తి కాదు” అని చంద్రశేఖర్ రావు స్పష్టంచేశారు.

## మహిళా ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు సరికాదు టీడీపి సీనియర్ నాయకురాలు మల్లి లక్ష్మి




కొవ్వూరు శాసనసభ సభ్యురాలు గౌరవ శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి గారి పై, ప్రసన్న కుమార్ అనుచిత వ్యాఖ్యలు మాట్లాడడం సరికాదన్నారు, మండలం టీడీపి నాయకులు భారీ ఎత్తున మహిళలతో నినాదాలు చేస్తూ జడ్పీ హైస్కూల్ నందు నుండి నార్త్ రాజుపాలెం సెంటర్ వరకు కొవ్వొత్తులతో ర్యాలీ చేయడం జరిగింది, ఈ సందర్భముగా మల్లి లక్ష్మి మాట్లాడుతూ ఒక మహిళాను అనుచిత వ్యాఖ్యలు చేయడం మంచి పద్ధతి కాదని హెచ్చరించారు, గత ప్రభుత్వములో టీడీపి నాయకులు పై కేసులు నమోదు, దాడులుచేయించిన ఘనత ఎవరిదంటే తగ్గిందని ప్రసన్న కుమార్ రెడ్డి కి దక్కిందని విలేకరుల సమావేశంలో వెల్లడించారు, ఒక మహిళాను విలేకరుల సమావేశంలో వెల్లడించారు, ఒక మహిళాను చూడకుండా హేళనచేసి మాట్లాడడం రాజకీయంలో సరైన విధానం కాదన్నారు, హేళనచేసి మాట్లాడడం రాజకీయంలో సరైన విధానం కాదన్నారు, ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు. మహిళా లు, అభిమానులు తదితరులు. పాల్గొన్నారు,

# ప్రమాద బాధితుల కోసం ఎక్స్-రే సేవలు ప్రారంభం

## ఎక్స్ రే యూనిట్ ప్రారంభించిన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

**చల్లపల్లి: జులై 15ఎల్లో సింగం న్యూస్**

ప్రమాద బాధితుల కోసం ఎక్స్-రే సేవలు ప్రారంభించినట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. మంగళవారం చల్లపల్లిలోని కస్తూరిబా మెమోరియల్ 30 పడకల ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో రూ.10 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన రెండు ఎక్స్-రే యంత్రాలు, ఒక కంప్యూటెడ్ రేడియోగ్రఫీ మిషన్ సేవలను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఆసుపత్రి మెడికల్ వ్యర్థముల నిల్వకు ఏపీ ఎంఐఎస్ డీసీ నిధులతో నిర్మించిన బయో మెడికల్ వేస్ట్ గదులను పరిశీలించారు. ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు. ప్రసూతి వార్డు, జనరల్ వార్డు, క్యాజువాలిటీల్లో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి, వారికి రొట్టెలు, బిస్కెట్ ప్యాకెట్లు అందచేశారు. కడుపులో నొప్పి బాధపడలేక ఆత్మహత్యా యత్నం చేసి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహిళను పరామర్శించి ఆమెకు ధైర్యం చెప్పారు. ఆసుపత్రిలో పాము కాటు బాధితులను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఆసుపత్రిని యాభై పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం దృష్టికి నివేదిక పంపినట్లు తెలిపారు. ప్రతిరోజు 120-150 మంది రోగులకు ఓపీ సేవలు అందిస్తున్న ఈ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న పై అంతస్తు వినియోగంలోకి తెచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య పరీక్షలతో పాటు గుండెపోటు నివారణకు అవసరమైన అత్యవసర ఇంజక్షన్ అందుబాటులో ఉందన్నారు. పేద ప్రజలు ఈ ఆసుపత్రిలో వైద్య బృందం అందించే ఉత్తమ సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, ఆసుపత్రి ఇంచార్జి సూపరింటెండెంట్ డాక్టర్ బోయిన శ్రీరంగ శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, డైరెక్టర్లు వరదా హరిగోపాల్, సాంతల కృష్ణవేణి, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు మోర్ల శివ, ఎంపీటీసీ సభ్యులు మేకా సత్యనారాయణ ప్రసాద్ (బంగారుబాబు), సీఐ కే.ఈశ్వరరావు, ఎస్ఐ పీ.ఎస్.వీ సుబ్రహ్మణ్యం, పంచాయతీ ఈఓ పీవీ మాధవేంద్రరావు, జనసేన టౌన్ అధ్యక్షులు బొందలపాటి వీరబాబు, నాయకులు తోట



బాలాజీ, అడపా రవి, గంగిశెట్టి బాబూ రాజేంద్ర, రావి రాజేశ్వరరావు, ఉరిమి మణికాంత్, షేక్ నసీంఘోరీ, నల్లమోతు వీరయ్య, గోళ్ళ ప్రసాద్, గ్రామ పెద్దలు నర్రా సాయిబాబు, ఉడత్తు బాబు, తమ్మన ప్రసాద్, తమ్మన సతీష్, ఆసుపత్రి వైద్యులు డాక్టర్ అవినాష్, డాక్టర్ సుమ, డాక్టర్ ఉమా మహేష్, డాక్టర్ దుర్గా శైలజ, డాక్టర్ వంశీ రామకృష్ణ పవన్, ఫిజియోథెరపీ డాక్టర్ వంశీ, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్టీఐ చే సమస్యలు పరిష్కారం - ఎమ్మెల్యే అరవిందబాబు

- ‘ఎఫ్ ఆర్టీఐ రాష్ట్ర సదస్సు గ్రాండ్ సక్సెస్”
- 240 మంది ప్రమాణ స్వీకారం
- 75 మందికి ఘనంగా సన్మానం
- కన్నుల పండుగగా అవార్డుల ప్రదానం

**నరసరావుపేటఎల్లో సింగంన్యూస్ ప్రతినిధి**

సమస్యల పరిష్కారానికి సమాచార హక్కు చట్టం దోహదపడుతుంది అని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టరు చదలవాడ అరవింద బాబు పేర్కొన్నారు. నరసరావుపేట లోని ఇస్సాపాలెం వాసవి అన్నదాన సత్రం లో ఫోరమ్ ఫర్ ఆర్టీఐ ఏపీ రాష్ట్ర సదస్సు జాతీయ ఉపాధ్యక్షులు మట్ట ప్రసాద్ అధ్యక్షత న జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే అరవిందబాబు మాట్లాడుతూ అవినీతిని అరికట్టేందుకు ఆర్టీఐ ఒక మార్గం అని, సహ చట్టం కోసం పని చేస్తున్న రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల నుంచి వచ్చిన ఎఫ్ ఆర్టీఐ కార్యకర్తలను అభినందిస్తూ, రాష్ట్ర సలహాదారునిగా బత్తుల మురళి మరో 240 మంది చేత జాతీయసహాయ కార్యదర్శి అజయ్ ప్రసన్న ప్రమాణ స్వీకారం చేయించారు. 75 మంది ముఖ్య కార్యకర్తలకు సన్మాన కార్యక్రమం, అవార్డుల ప్రదానం కన్నుల పండుగలా జరిగిందన్నారు.మరో ముఖ్య అతిథిగా హాజరైన జాతీయ అధ్యక్షులు ప్రత్తిపాటి చంద్రమోహన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎఫ్ ఆర్టీఐ చేస్తున్న కార్యక్రమాలు,పేద ప్రజలకు చేస్తున్న సేవలగురించి వివరించారు.సత్వరమే హిరింగ్, పెండింగ్ కేసుల పరిష్కారం జరిగే విధంగా, 19(8),20(2) ప్రకారం జరిమానాలు విధించాలని, క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఎఫ్ ఆర్టీఐ నిత్యం రాష్ట్ర సమాచార కమిషన్ ను కోరుతున్నదని ఏం.ఎల్.ఏ.కి వివరించి, నీతి నిజాయితీ గా కుల, మత, లింగ,పార్టీ రహితంగా స్వచ్ఛందంగా ఎఫ్ ఆర్టీఐ అభివృద్ధికి కృషి చేయాలని ఏం.ఎల్.ఏ.ని ప్రత్తిపాటి కొరుతూ సూచించారు. సదస్సు సక్సెస్ చేసిన కార్యకర్తలు, బత్తుల మురళి టీమ్, మట్ట ప్రసాద్ లను అభినందించారు. బహుజన టైమ్స్ ఎడిటర్ దుర్గాప్రసాద్ , చాన్విక జ్యోతి ఎడిటర్ వడ్డాది ఉదయ్ కుమార్ లకు ఘన సన్మానం చేశారు.ఫోరం ఫర్ ఆర్టీఐ సదస్సుకు వచ్చిన ప్రముఖులు,వివిధ హొదాలలో వున్న కార్యకర్తలు కి తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని,ఎమ్మెల్యే అరవింద బాబు సభాముఖంగా అందర్నీ ఉద్దేశించి ప్రసంగించారు





# కోడూరులో ఘనంగా

## సాయి బాబు పుట్టినరోజు వేడుకలు





**కోడూరు. జులై 15::ఎల్లో సింగం న్యూస్**

దివిసీమ కోడూరు లైన్స్ క్లబ్ అధ్యక్షులు,జనసేన పార్టీ నాయకులు పూత బోయన సీతారత్న సాయిబాబు పుట్టినరోజు వేడుకలను కోడూరు మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కేకును పూత బోయన సీతారత్న సాయి బాబు కట్ చేశారు.ఈ కార్యక్రమం లో కోడూరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు మరె గంగయ్య, అవనిగడ్డ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యాసం చిట్టి బాబు, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, కోడూరు పట్టణ అధ్యక్షులు కోట రాంబాబు, యర్రం శెట్టి దామోదర్ రావు, గుడివాక శివరావు,చందన నరసింహారావు, సిద్ధినేని అశోక్ నాయుడు, రేపల్లె పిచ్చేశ్వరరావు, విశ్వనాధుని మురళి, కాగిత రామారావు, ముద్దినేని చందర్రావు,కడవకొల్లు రంగ, కోట ప్రసాద్, సనక జగన్,అప్పికట్ల వినోద్, మల్ల వెంకటేశ్వరరావు, బెల్లంకొండ సుబ్బయ్య, చందు రామాంజనేయులు, పెద్ది బాబురావు, పోషడాపు భాను రేపల్లె సిద్ధినేని అశోక్ నాయుడు, రేపల్లె పిచ్చేశ్వరరావు, విశ్వనాధుని మురళి, కాగిత రామారావు, ముద్దినేని చందర్రావు,కడవకొల్లు రంగ, కోట ప్రసాద్, సనక జగన్,అప్పికట్ల వినోద్, మల్ల వెంకటేశ్వరరావు, బెల్లంకొండ సుబ్బయ్య, చందు రామాంజనేయులు, పెద్ది బాబురావు, పోషడాపు భాను రేపల్లె రఘురాం, తలశిల చిన్న, బచ్చు పూర్ణచంద్రరావు తో పాటు పెద్ద సంఖ్యలో జనసేన నేతలు పాల్గొన్నారు. సాయిబాబు పుట్టినరోజు సందర్భంగా చిరు వ్యాపారస్తులకు గొడుగుల పంపిణీ లైన్స్ క్లబ్ అధ్యక్షులు పూత బోయన సీతారత్న సాయిబాబు పుట్టినరోజు సందర్భంగా చిరు వ్యాపారులకు గొడుగుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పూత బోయన సాయిబాబు చేసిన సేవలను కొనియాడారు.

# డాక్టర్ ఉప్పులేటి దేవీ ప్రసాద్ ని కలిసిన వివిధ సంఘాల నాయకులు

**విజయవాడ, ఎల్లో సింగంన్యూస్ ప్రతినిధి**

రిపబ్లికన్ పార్టీ అఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మరియు అఖిల భారత మాల సంఘాల జేఏసీ చైర్మన్ డాక్టర్ ఉప్పులేటి దేవీ ప్రసాద్ ని వివిధ సంఘాల నాయకులు కలిసి సంఘీభావం తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో మంగళవారం బిసి రాష్ట్ర నాయకులు రామాంజనేయులు, రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ %ఱ% మాల మహానాడు నాయకులు బండి కనక ప్రసాద్, ప్రముఖ రాజకీయ విశ్లేషకులు అల్లాడి జోసెఫ్, వైస్సార్సీపీ నాయకులు దాసరి వీరయ్య మరియు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గుర్రం రామారావు తదితరులు కలిశారు. రాష్ట్రంలో మాలలపై జరుగుతున్న



దాడులపై మరియు రాజకీయ పరిస్థితులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన ఫోరం ఫర్ ఆర్టీఐ రాష్ట్ర సదస్సు

ఎల్లో సింగం న్యూస్ ప్రతినిధి

ఈ రోజు ఫోరం ఫర్ ఆర్టీఐ జాతీయ అధ్యక్షులు అమరావతి కి చెందిన ప్రత్తిపాటి.చంద్ర మోహన్ విశిష్ట అతిథిగా, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ పల్నాడు కు చెందిన మట్టా.ప్రసాద్ సభా అధ్యక్షులుగా,రాయలసీమ కు చెందిన నేషనల్ జాయింట్ సెక్రటరీ కుప్పాల.అజయ్ ప్రసన్న కుమార్ గౌరవ అతిథిగా నరసరావు పేట లో జరిగిన రాష్ట్ర సదస్సుకు పలు జిల్లాల నుంచి వచ్చిన ఎఫ్ ఆర్ టి ఐ నాయకత్వాలు,ఆర్ టి ఐ అవేర్నెస్ కార్యకర్తలు, లోకాయుక్త కు సంబంధించిన మేధావులు, హ్యూమన్ రైట్స్ సామాజిక ఉద్యమ కారులుతో, ఇస్సప్పాలెం ,మహంకాళి దేవస్థానప్రాంగణంలో,ఆర్యవైశ్య మండపంలో సమావేశం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నరసరావు పేట శాసన సభ్యులు అరవింద్ బాబు, వివిధ పార్టీ ల జిల్లా అధ్యక్షులు, వివిధ రంగాల నిపుణులు కూడా విశిష్ట అతిథిలుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రముఖ విద్యా ప్రదాత,సామాజిక వేత్త ఐన బత్తుల.మురళీ ను ఎఫ్ ఆర్ టి ఐ రాష్ట్ర సలహాదారుగా సభా ముఖంగా ప్రకటించారు వారితో ప్రమాణ స్వీకారం చేయించారు సభలో మేధావులు,వక్తలు ఆర్ టి ఐ, లోకాయుక్త, హ్యూమన్ రైట్స్ మీద కార్యకర్తలకు, పెద్ద సంఖ్యలో పాల్గొన్న సామాన్య ప్రజలు ను ఉద్దేశించి అవగాహన కార్యక్రమంనిర్వహించారు.ఈ సభావేదికగానే,ఫోరం ఫర్ ఆర్టీఐ తరపున నేషనల్ బెస్ట్ సోషల్ వర్కర్ అవార్డ్ ను తిరుపతి జిల్లా కు చెందిన సీనియర్ మ్యాథ్స్ లెక్చరర్ కుప్పాల అజయ్ ప్రసన్న కుమార్ కు, జాతీయ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ మరియు సభా వేదికను అలంకరించిన విశిష్ట అతిథిలు చేతుల మీదుగా షీల్డ్ ను ప్రదానం చేసి అభినందించారు. జిల్లా బెస్ట్ ప్రెసిడెంట్ గా, కర్నూలు కు చెందిన వై.ఎల్లప్పకు షీల్డ్ అందించి



సన్మానించారు. అలాగే ఈ సభలో ఎఫ్ ఆర్ టి ఐ వివిధ జిల్లాల ప్రముఖ లీడర్షిప్స్, నిబద్ధత గల ఆక్టివ్ కార్యకర్తలు అందరికీ షీల్డ్స్ ,దుస్సాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా నూతనంగా చేరిన పలువురు ఆక్టివ్ మెంబెర్స్ అందరికీ ఐ.డి. కార్డు లు అందచేయటం జరిగింది.ప్రజా సమస్యలు, ఎఫ్ ఆర్ టి ఐ విధి విధానాల మీద ఆక్టివ్ గా లేని కొన్ని జిల్లాల వారి స్థానంలో నూతన కమిటీలును యేర్పాటు చేసి, నూతన అధ్యక్షులను, కార్యదర్శులను ,ప్రకటించారు.బోజన విరామం అనంతరం ఫోరం ఫర్ ఆర్ టి ఐ జాతీయ,రాష్ట్ర, జిల్లా, మండల ,పట్టణ నాయకత్వాలు,ముఖ్య ఆక్టివ్ మెంబెర్స్ తో అంతర్గత సమావేశం నిర్వహించి అందరితోనూ ఫోరం.ఫర్.అర్.టీ.ఐ. అధ్యక్షులు చంద్రమోహన్ ప్రతిజ్ఞ చేయించారు, ఫోరం ఫర్ ఆర్టిఐ గురించి అందరికీ అవగాహన ను కల్పించి రాష్ట్ర సదస్సును దిగ్విజయంగా ముగించారు.

# మచిలీపట్నంలో మేరా యువభారత్ వరల్డ్ సిల్క్ కార్యక్రమం






మచిలీపట్నం ఎల్లో సింగం15/


కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వశాఖ శాఖ మేరా యువభారత్ మై భారత్ మరియు కృష్ణ జిల్లా స్కిల్ డెవలప్మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం మచిలీపట్నం పద్మవతి మహిళా డిగ్రీ కళాశాల నందు వరల్డ్ యూత్ స్కిల్ డే కార్యక్రమం నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమంలో మేరా యవ భారత్ మై భారత్ ప్రతి ఒక్కరూ మైభారత్ పోర్టల్ రిజిస్టర్ కావాలని తద్వారా అనేక కార్యక్రమాలను మై భారత్ పోర్టల్ ద్వారా నేర్చుకోవాలని ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ మరియు వెబ్ డిజైన్ యాప్ డెవలప్మెంట్ వంటి అనేక అంశాలను జోడించి యువతకు అందించడం జరుగుతుందని అన్నారుఈ కార్యక్రమంలో ఎంమ్ ఎల్. అదిత్య మాట్లాడుతూ ఏపీ స్కిల్ డెవలప్మెంట్ ద్వారా అనేక ఏఐ ఆధారిత కోర్సులను విద్యార్థులకు మరియు యువతకు అందించడం జరుగుతుందని ప్రముఖ ఎక్స్పర్ట్స్ తో ఎప్పటికప్పుడు వారికి ఎక్స్పిరియన్స్ లెర్నింగ్ ఇవ్వడం ద్వారా వారు జీవితంలో మంచి అవకాశాలు పొందుతారని అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆకూరి శ్వేతా. పి. రాము తదితరులు పాల్గొన్నారు ప్రతిభ వంతులైనా విద్యార్థిని లకు సర్టిఫికెట్స్ ను అందజేశారు

# ఏకగ్రీవంగా ప్రమాణ స్వీకారం చేసిన చైర్మన్, డైరెక్టర్స్



ఏలూరుఎల్లో సింగం న్యూస్ ప్రతినిది

ముదినేపల్లి మండల అధ్యక్షుడు చల్లగుళ్ళ శోభనాద్రి చౌదరి ముఖ్య అతిథిగా ఆదిత్య చౌదరి అధ్యక్షతన గ్రామ సర్పంచ్ గంటారాకేష్ ఆధ్వర్యంలో పెద్దపాలపర్రు పీ.ఏ.సీ.ఎస్. చైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన బొప్పన లక్ష్మి నరసింహారావు పెద్దపాలపర్రు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (బ్యాంకు) చైర్మన్గా బొప్పన వెంకట నరసింహారావు ,డైరెక్టర్స్ లతో అధికారి విన్నకోట వెంకట నాగేశ్వరరావు (.ఎక్స్.పీ.ఐ.సీ.) ఆధ్వరములో సొసైటీ సెక్రటరీ కే.నాగమల్లేశ్వరి ప్రమాణ స్వీకారం చేయించారు, గ్రామీణాభివృద్ధికి కట్టుబడిన నాయకుడిగా నరసింహారావు ప్రత్యేక గుర్తింపు పొందారు. గతంలో నీటి వినియోగదారుల సంఘం (వాటర్ యూజర్స్ అసోసియేషన్) అధ్యక్షుడిగా కూడా సేవలు అందించారు. ఆ హోదాలో ఆయన సాగునీటి సద్వినియోగానికి విశేష కృషిచేశారు. రాజకీయ కుటుంబానికి చెందిన బొప్పన నరసింహారావు తండ్రి బసవేశ్వరరావు కూడా ఈ సొసైటీ చైర్మన్ గా పనిచేశారు. వీరి తాత శోభనాద్రి మూడు దశాబ్దాలకు పైగా గ్రామ సర్పంచ్ గా విశేష సేవలు అందించారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ వ్యవసాయదారులకు సకాలంలో రుణసహాయం అందించడమే తన ప్రాథమిక లక్ష్యం అన్నారు. పారదర్శక పాలనకు కట్టుబడి పనిచేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముదినేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి ముఖ్య అతిథిగా హాజరు కాగా, గన్నమనేని వెంకటేశ్వర రావు అధ్యక్షత వహించారు. సొసైటీ డైరెక్టర్ లుగా నియమితులైన పల్లపోతు ప్రసాద్, అడుసుమిల్లి కుశ కుమార్, సీనియర్ నేతలు చిన్నబ్బాయి, మండల యువనేత ఆదిత్య,ముఖ్య వక్తగా గన్నమనేని వెంకటేశ్వరరావు, రాఘవాపురం తెలుగుదేశం నేత ముప్పన ప్రసాద్, కోడూరు దేశం నాయకులు శివాజీ, గ్రామ సర్పంచ్ రాకేష్, పంచాయితీ సభ్యులు నిరంజనరావు, శ్రీనివాస్,తెలుగుదేశం నేతలు ఈదర రాఘవేంద్ర రావు, వేములపల్లి వెంకట నారాయణ (నాని) , బీ.ఎల్. నరసింహారావు, సొసైటీ అధికారులు సభ్యులు, బ్యాంకు సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# మహిళ అరెస్ట్



విజయవాడ క్రైం డెస్క్ (ఎల్లో సింగం)

బస్సులు, ఆటోల్లో తిరుగుతూ, అవకాశం దొరికినప్పుడ ంప్రయాణికుల బ్యాగులజిప్పులు తెరిచివిలువైన వస్తువులను దొంగిలిస్తోన్న మహిళా నేరస్థురాలిని కాశీబుగ్గ టౌన్ పోలీసులుపట్టుకుని అరెస్టు చేశారని మంగళవారం కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ లోనిర్వహించిన పత్రిక సమావేశంలో కాశీబుగ్గ సబ్ డివిజన్ డీఎస్పీవి.వెంకటప్పారావు వెల్లడించారు. ముద్దాయి పరుపల్లి దుర్గాస్వగ్రామం అనకాపల్లి. ఈమె బస్సులు,ఆటోల్లోతిరుగుతూ,అవకాశం దొరికినప్పుడు ప్రయాణికుల బ్యాగులు జిప్పులు తెరిచివిలువైన వస్తువులుంటే దొంగిలిస్తుందని, ఈ క్రమంలో ఈమెపైశ్రీకాకుళం రెండో పట్టణ పోలీసులు, గాజువాక, అనకాపల్లి,అనకాపల్లిరైల్వే పోలీస్ స్టేషన్, నర్సీపట్నం, చోడవరం, నెలిమర్ల, మరికొన్నిపోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగతనాలకు పాల్పడి, పట్టుబడి జైలుకువెళ్ళిందన్నారు. నరసన్నపేటలోనున్న తన బావ వద్దకు వస్తూ జూన్నాలుగున ఫిర్యాదుదారు తన పిల్లలతో కలిసి శ్రీకాకుళంలో బస్సుఎక్కగా, ఈమెకూడా అదే బస్సులో ఎక్కి వారితో మాటలు కలిపిపలాస వెళు తున్నట్లుగా ఫిర్యాదీదారు చెప్పగా ఆమె కూడాపలాసకుటికెట్ తీసుకుని ఆమె తోపాటు పలాస వస్తూ, కాశీబుగ్గ బస్టాండ్ వద్దఆమె బ్యాగుజిప్తెరిచిఅందులోనున్నబంగారువస్తువులుదొంగిలించిందని, మరల ఏదైనా దొంగతనం చేసేందుకు కాశీబుగ్గకురాగా పోలీసులకుసోమవారంపట్టుబడిందన్నారు.

## ప్రతిభకు ప్రశంస

పై కేసులో క్రియాశీలకంగా వ్యవహరించి నేరస్థురాలిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ సీఐ,పోలీస్ సిబ్బందిని ఎస్పీ కేవీ. మహేశ్వరరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రతిరోజు ఇంటి వద్దనే వ్యర్థాల సేకరణ జరగాలి

## విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం ఆదేశాలు



విజయవాడ, ఎల్లో సింగం న్యూస్ ప్రతినిది

ఇంటి వద్దనే వ్యర్థ సేకరణ కచ్చితంగా జరగాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం అన్నారు. మంగళవారం ఉదయం తన పర్యటనలో భాగంగా బందర్ రోడ్, రామవరప్పాడు రింగ్, కరెన్సీ నగర్, మెయిన్ రోడ్, హై టెన్షన్ లైన్ రోడ్, గురునానక్ కాలనీ, పటమట, పంట కాలువ రోడ్డు, రైతుబజార్, హై స్కూల్ రోడ్ ప్రాంతాలని పర్యటించి క్షేత్రస్థాయిలో పారిశుధ్య నిర్వహణ పరిశీలించారు. నగరంలోని వార్డులన్నీ పరిశుభ్రంగా ఉంచాలని అందుకు అవసరం అయితే కాంట్రాక్ట్ ద్వారా వార్డుకు కనీసం పదిమందినైనా తీసుకొని పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని, ప్రతిరోజు నగరపాలక సంస్థ వారి 60 ట్రాక్టర్లు, 140 క్లాప్ ఆటోలు, 15 ప్రైమరీ ఆటోలతో ఇంటింటి వ్యర్థ సేకరణ జరుగుతూ ఉండాలని, ప్రజలకు పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు ప్రైమరీ ఆటోలతో ఇంటింటి వ్యర్థ సేకరణ జరుగుతూ ఉండాలని, ప్రజలకు పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తనివ్వకూడదని, ప్రతి వార్డ్ పరిశుభ్రంగా ఉండాలని దానికి సానిటరీ ఇన్స్పెక్టర్ బాధ్యత వహించాలని, పెద్దవార్డులకు అవసరమైతే అధికంగా వర్కర్లను తీసుకొని నగరంని పరిశుభ్రంగా ఉంచాలని అధికారులు నిత్యం ఫీల్డ్ లోనే ఉంటూ పర్యవేక్షిస్తుండాలని అధికారులను ఆదేశించారు.

## నూతన గవర్నర్ అశోక్ గజపతి రాజు ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే బేబినాయన



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి :**

గోవా కు నూతన గవర్నర్ గా నియమితులైన పూసపాటి అశోక్ గజపతిరాజు ను బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన విజయనగరం అశోక్ బంగ్లాలో మంగళవా రం సాయంత్రం బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన మర్యాద పూర్వకంగా కలిసి ఎమ్మెల్యే బేబినాయన అభినందనలు తెలియజేశారు..

## పి 4 కార్యక్రమం అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలి: జిల్లా కలెక్టర్



**మచిలీపట్నం,**

పేదరిక నిర్మూలన లక్ష్యంగా చేపట్టిన పి 4 కార్యక్రమం అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం ఆయన కలెక్టరేట్ లోని తన చాంబర్లో స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యసాధనలో భాగంగా పి 4 (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్ట్నర్షిప్) కార్యక్రమం అమలు పురోగతిపై నియోజకవర్గాల ప్రత్యేక అధికారులతో సమీక్షించారు. ఈ క్రమంలో అమరావతి రాష్ట్ర సచివాలయం నుంచి వచ్చిన ప్రణాళిక విభాగం అసిస్టెంట్ మేనేజర్ దుర్గాప్రసాద్ పి 4 కార్యక్రమ ముఖ్య లక్ష్యాలు, కీలక పనితీరు సూచికలు, జనాభా నిర్వహణ తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు వివరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో పేదరిక నిర్మూలనలో పి 4 కార్యక్రమం కీలకంగా వ్యవహరించనున్నదని, పూర్తిస్థాయిలో అమలు అయ్యేలా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమానికి సంబంధించిన సమస్యలు, సలహాలు సూచనలు తెలియజేయాలని కోరారు. అర్హులైన పేద కుటుంబాలను గుర్తించడంతో పాటు వారిని దత్తత తీసుకునేందుకు మార్గదర్శిలను గుర్తించి ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలన్నారు.మార్గదర్శిలు బంగారు కుటుంబాలను ఎంచుకునే క్రమంలో ఆన్లైన్ పోర్టల్ లో కేవలం కుటుంబ యజమాని పేరు మాత్రమే కాకుండా కుటుంబంలోని సభ్యులందరి పేర్లు తదితర వివరాలు ప్రదర్శితమయ్యే విధంగా చూడాల్సిన అవసరం ఉందని, అదేవిధంగా ఒకే బంగారు కుటుంబాన్ని అవసరాల వారీగా ఎక్కువ మంది మార్గదర్శిలు ఎంచుకునే సౌలభ్యం ఉండాలని ప్రణాళిక విభాగం అసిస్టెంట్ మేనేజర్ కు సూచిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో మరిన్ని మార్పులు చేర్పులు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు జెడ్పి సీఈవో కన్నమనాయుడు, డ్వామా పీడీ ఎన్వీ శివ ప్రసాద్, డిపిఓ డాక్టర్ జే అరుణ, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ ఆర్ వెంకట్రావు, పశుసంవర్ధక శాఖ అధికారి చిన నరసింహులు, మార్కెటింగ్ ఎడి నిత్యానంద్, సిపిఓ ఎస్ భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ ఎడమ కాలువకు వెంటనే నీటిని విడుదల చేయాలి

రాష్ట్ర ప్రభుత్వం సాగర్ ఎడమ కాలువ ఆయకట్టుకు వెంటనే నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు డిమాండ్ చేసారు. విలేఖరులతో మాట్లాడుతూ రైతాంగం ఇప్పటికే దుక్కులు దున్ని, నారుమళ్ళు సిద్ధం చేసుకొన్నారని తెలిపారు. కానీ బావులు, బోర్లు కింద సక్రమంగా నీరు అందక, పైగా గత వారం రోజుల నుండి ఎండలు చాలా తీవ్రంగా ఉండటంతో చాలాచోట్ల నారుమళ్ళు ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేసారు. ప్రస్తుత పరిస్థితుల్లో నారుమళ్ళ రక్షణకు నీరు ఎంతో అవసరమని, కనుక సాగర్ ఎడమ కాలువకు తక్షణమే నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని చెప్పారు. ప్రస్తుతం నాగార్జున సాగర్ ప్రాజెక్టులో నీటిమట్టం 550 అడుగులకు పైగా ఉన్నందున ఎడమ కాలువకు నీటి విడుదలకు ఎలాంటి ఆటంకం ఉండదని చెప్పారు. అధికార యంత్రాంగం అరకొరగా కాకుండా ఎక్కువ పరిమాణంలో నీటిని విడుదల చేస్తే చివరి భూములకు సైతం నీరు అంది రైతాంగం ఎలాంటి ఇబ్బంది లేకుండా ముమ్మురంగా ఆనందంతో వ్యవసాయ పనులలో నిమగ్నమవుతారని చెప్పారు.

# టెక్నాలజీ పుణ్యమా అని "బాల్యం" గాడి తప్పుతోందా..?




**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి :**

ఇంటర్నెట్ ఎప్పుడై తే మొదలైందో,ప్రతి విషయం కూడా ఓపెన్ అవ్వటం (తెరచుకోవడం) మొదలుపెట్టింది..పుట్టిన వెంటనే ఆడుకోవడానికి బొమ్మలు ఇవ్వడం మానేసి, సెల్ ఫోను చేతిలో పెట్టడం తల్లిదండ్రులు ఎప్పు డైతే మొదలు పెట్టా రో,అప్పుడే బాల్యం రాక్షసంగా మారిం ది..తోటి పిల్లలతో దాగుడుమూతలు, కోతికొమ్మచ్చి,అష్టా చమ్మ,గోలి కాయలు లాంటి ఆటలు ఆడు కోవడం మానేసి, ఆన్ లైన్లో అత్యంత భయంకరమైన గేమ్స్ (ఫైర్ ఫాక్స్..)ఆడటం మొదలుపెట్టారు..తోటి పిల్లలను ప్రేమించ డం మానేశారు. డిజిటలైజేషన్ పుణ్య మా అని,ఎల్కేజీ నుంచి టెక్నో స్కూల్స్ అంటూ పేర్లు పెట్టి, పిల్లలను టెక్నాలజీ వైపు నడిపిస్తూ,ఒక యంత్రాల మాదిరిగా తయారు చేయడం, పాఠశాల యాజమా న్యాలకు బాగా అల వాటుగా అయింది. (ఇది వ్యాపారం).. శిక్ష(దండన) అనేది ఎప్పుడైతే విద్యా కరికులం నుండి తొలగించారో, అప్పుడే పిల్లలకు భయం పూర్తిగా పోయింది.క్రమశిక్షణలో పెడితే పిల్లలు ఏమైపోతారో అనే భయంతో తల్లిదండ్రులు కూడా రావడంతో,పిల్లలకు భయం చెప్పడం మానేశారు.అన్ని న్యూక్లియర్ కుటుంబాలు కావడంతో,ఇంట్లో పెద్ద వారు ఎవరూ లేకపోవడంతో,పెద్దలు భయం కూడా పిల్లలకు పోయింది..ఇటు ఉపాధ్యాయులు అంటే భయం లేదు,తల్లిదండ్రులు అంటే భయం లేదు,పెద్దలంటే భయం లేదు,బాల్యం అనేది పూర్తిగా గాడి తప్పింది..ర్యాంకులు వేటలో పడిన పాఠశాలల యాజమాన్యాలు కూడా,పిల్లలకు క్రమశిక్షణ చెప్పే విషయాన్ని పూర్తిగా పక్కన పెట్టాయి,పైగా వేల కొలది,లక్షల కొలది ఫీజులు కడుతున్నారు కావున,గట్టిగా రూల్స్ పెడితే ఎక్కడ అడ్మిషన్లు తగ్గిపోతాయో అనే యాజమాన్యాలకు భయం..,భయం చెప్తే,పిల్లలెక్కడ అపార్థం చేసుకొని,ఏ అఘాయిత్యానికి పాల్పడతారో అనే తల్లిదండ్రులకు భయం..,వెరసి స్కూల్స్ యాజమాన్యాల అలసత్వాన్ని,తల్లిదండ్రుల అమాయకత్వాన్ని క్యాష్ చేసుకుంటూ,బాల్యం నుండే బరితెగింపు అలవాట్లు నేర్చుకోవడం మొదలైంది..హై స్కూల్ కి వెళ్లాలంటే సెల్ ఫోన్ కావాలి,బండి కావాలి,పాకెట్ మనీ కావాలి అని తల్లిదండ్రులను సతాయిస్తూ,రోడ్లపై బలాదూర్ తిరగడం,అనుకోని ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోవడం ఈ మధ్యకాలంలో సర్వసాధారణంగా మారింది.మైనర్ డ్రైవింగ్ అనేది ఇప్పుడు ఒక మామూలు విషయంగా మారింది..ఇక చెడు అలవాట్లు హైస్కూల్ స్థాయినించే ప్రారంభం అవుతున్నాయి..ఇక కాలేజీకి వెళ్లే టైంకి రౌడీల్లాగా,గూండాలు లాగా తయారవుతు న్నారు..అవసరం లేని తగువుల్లో, గొడవల్లో తలదూరుస్తూ, పోలీస్ కేసుల్లో చిక్కుకుంటూ జీవితాలు సర్వనాశనం చేసుకుంటున్నారు..టెక్నాలజీ అనేది మనిషి జీవితాన్ని మరంత సౌకర్యవంతంగా మార్చడానికి సుడిలోపడ్డానికి మనిషి జీవితాన్ని మరంత సౌకర్యవంతంగా మార్చడానికి తప్ప,సమస్యల సుడిలోపడ్డానికి కాదు..ఇప్పటికైనా స్కూలు యాజమాన్యాలు,తల్లిదండ్రులు,పెద్దలు,జరిగిన పొరపాట్లను గుర్తించి ,పిల్లలను క్రమశిక్షణలో పెట్టడానికి ప్రయత్నించకపోతే,ప్రతి ఇంట్లో కూడా అర్ధాంతర చావులు వినాల్సి వస్తుంది.. బాల్యాన్ని గాడిలో పెడదాం..నవభారతావనిని నిర్మిద్దాం...

# డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు జర్నలిస్టు హెల్త్ స్కీమ్ పొడిగింపు

**- జీవో ఎం.ఎస్ నెం. 77 విడుదల**

**- శ్రీ హిమాన్షు శుక్ల, సంచాలకులు, సమాచార పౌరసంబంధాల శాఖ**

**విజయవాడ డెస్క్ (ఎల్లో సింగం)**

వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీమ్ 2025%-%26 ఆర్థిక సంవత్సరానికి పొడిగిస్తూ వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంగళవారం జీవో యం.యస్ నెం. 77 ను జారీ చేసినట్లు సమాచార పౌర సంబంధాల శాఖ, సంచాలకులు శ్రీ హిమాన్షు శుక్ల ఒక ప్రకటనలో తెలిపారు. కావున రాష్ట్ర వ్యాప్తంగా అక్రిడిటేషన్లు అమలులో ఉన్న వర్కింగ్ జర్నలిస్టులందరూ ఈ పథకం ప్రీమియం క్రింద రూ. 1250/- వెబ్ సైట్ ద్వారా ఈ క్రింద తెలిపిన పద్దుకు చెల్లించి లబ్ధి పొందవలసినదిగా సంచాలకులు తెలిపారు.: 8342-00-120-01-03-001-001, 2703 0802 003ప్రీమియం చెల్లించిన జర్నలిస్టులు ఒరిజినల్ చలానా, రెన్యూవల్ చేయించుకున్న రాష్ట్ర స్థాయి అక్రిడిటేషన్ జిరాక్స్ కాపీలను విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్, ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ లోని రెండవ ఫ్లోర్ లో ఉన్న సమాచార పౌర సంబంధాల శాఖ, సంచాలకుల కార్యాలయంలోనూ, జిల్లా స్థాయి జర్నలిస్టులు సంబంధిత జిల్లా కేంద్రాల్లోని సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో అందజేయాల్సిందిగా సంచాలకులు హిమాన్షు శుక్ల తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీం ప్రీమియం రూ. 2,500 కాగా ఇందులో జర్నలిస్టు వాటా రూ. 1,250, ప్రభుత్వం వాటా రూ. 1,250 అన్నారు. జర్నలిస్టు, భార్య/భర్త, పిల్లలు, జర్నలిస్టుపై ఆధారపడిన తల్లిదండ్రులకు ఈ స్కీమ్ వర్తిస్తుందన్నారు. ఈ స్కీమ్ లో భాగంగా ప్రభుత్వం కార్పస్ ఫండ్ ను నిర్వహిస్తూ జర్నలిస్టుల వైద్య ఖర్చులను డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు విధి విధానాలను అనుసరించి చెల్లిస్తుందన్నారు.జర్నలిస్టు హెల్త్ స్కీమ్ ద్వారా జర్నలిస్టులు, వారిపై ఆధారపడ్డ కుటుంబ సభ్యులకు ఏదైనా అనారోగ్యం సంభవించిన ప్రతిసారి రూ. 2 లక్షల వరకు విలువ చేసే వైద్య సేవలు అందుతాయని, ఇలా సంవత్సర కాలంలో ఎన్నిసార్లైనా పరిమితులు లేకుండా ఈ సదుపాయాన్ని అందిస్తారని తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీమ్ ద్వారా జర్నలిస్టులకు ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ (%జుఎూ%) తరహాలో నగదు రహితంగా వైద్య సేవలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీమ్ ద్వారా పొందే వైద్య సేవల విషయంలో ఎలాంటి ఆదాయ పరిమితులు లేవని, అదే విధంగా నిర్దేశిత చికిత్సలకు సంబంధించి ఉచిత అవుట్ పేషెంట్ సేవలు కూడా పొందవచ్చని ఆయన వివరించారు. ఈ పథకానికి డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీగా, అదే విధంగా సమాచార పౌర సంబంధాల శాఖ నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుందని ఆయన పేర్కొన్నారు. అక్రిడిటేషన్ కలిగి ఉన్న జర్నలిస్టులందరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని శ్రీ హిమాన్షు శుక్ల ఆ ప్రకటనలో కోరారు.

# గ్రంథాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే బేబినాయన..

**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి**

బొబ్బిలి పట్టణంలో ఉన్న గ్రంథాలయా నికి సంబంధించి కొన్ని సమస్యలు ఎమ్మెల్యే బేబినాయన దృష్టికి రాగా మంగళవారం పురపాలక చైర్మన్ చైర్మన్ రాంబార్కి శరత్ బాబు శరత్ తో కలిసి గ్రంథాల యాన్ని సందర్శించా రు.ప్రధానంగా విద్యార్థినులకు వాష్ రూమ్స్ ఏర్పాటు మరియు బోరు బావి నీటి సమస్యను వారు ఎమ్మెల్యే బేబినాయన కు వివరించారు.ఆ సమస్యలు గురించి పురపాలక చైర్మన్ రాంబార్కి శరత్ బాబు తో మాట్లాడి వెంటనే పరిష్కరించే లా చూడాలని ఎమ్మెల్యే బేబినాయన కోరారు. అలాగే అధిక ఉష్ణోగ్ర త సమయంలో గ్రంథాలయంలో చదువుకునే వారికి సమస్యగా ఉందని తెలుపగా ఎమ్మెల్యే బేబినాయన తన సొంత నిధులతో ఫాల్ సీలింగ్ ఏర్పా టు చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్ర మంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి అల్లాడ భాస్కరరావు,5వ వార్డు టీడీపీ నాయ కులు వెలగాడ వాసు తదితరులు పాల్గొన్నారు.







# అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పై అట్రాసిటీ కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలి బాస్ కమిటీ

**కుప్పం: జూలై 15/(ఎల్లో సింగం)**

బుద్ధు ని తల నరికిన ఉన్మాద దుర్ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసి నిందితులపై దేశద్రోహం కేసు నమోదు చేయాలిఈనెల 28న మదనపల్లిలో దక్షిణాది రాష్ట్రాల ఇండియా కూటమి నాయకులతో జైల్ భరో నిర్వహిస్తాంభారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర అధ్యక్షులు యు గణపతి పిలుపు

తథగతుడు గౌతమ బుద్ధుని తల నరికిన ఉన్మాద దుర్ఘటనపై విచారణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేసి నిందితులపై దేశ ద్రోహం నమోదు చేసి,కుల వివక్షతో బౌద్ధులను అవమానించి - దురుసు ప్రవర్తనతో దళిత నేతల్ని గాయపరచి , బాధితులపై తప్పుడు కేసులు నమోదు చేయించిన అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పై అట్రాసిటీ కేసు నమోదు చేసి ఎస్పీ ని సస్పెండ్ చేయాలని చిత్తూరు జిల్లా ప్రజా సంఘ నాయకులు డిమాండ్ చేశారు. నేడు చిత్తూరు జిల్లా కుప్పం పట్టణంలో సుజ్ఞానానంద మీటింగ్ హాలులో భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర కార్యదర్శి యం బాలకృష్ణ అధ్యక్షతన పలు ప్రజా సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో రైతు హక్కుల పోరాట సమితి ఓబుల రాజు, దళిత నాయకులు దేవరాజు మాదిగ, దళిత నాయకులు బాలచంద్రబాబు,రాష్ట్ర , ఆల్ ఇండియా బంజారాసేవాసంగ్ జిల్లా అధ్యక్షులు రవి నాయక్ , సిపిఎం సీనియర్ నాయకులు శివశంకర్,పలమనేరు బిఎస్పి నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీనివాసులు, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కంద స్వామి, ఆర్ పీ ఐ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ రవికుమార్, మాట్లాడుతూ, అన్నమయ్య జిల్లా మదనపల్లి మండలం అంకి శెట్టిపల్లి గ్రామంలో ఉన్న బుద్ధుని కొండపై ఇటీవల గౌతమ బుద్ధుని విగ్రహాన్ని ధ్వంసం చేసిన ఉన్మాద ఉద్ఘటనపై సకాలంలో మదనపల్లె తాలూకా సిఐ కళా వెంకటరమణ నిర్వాహకుల ఫిర్యాదు స్వీకరించకుండా కేసును నీరు కార్చేందుకు ప్రయత్నిస్తున్న నేపథ్యంలో బుద్ధ అంబేద్కర్ సమాజ్ ఫౌండర్ పిటీఎం శివప్రసాద్ మరియు బౌద్ధులు శాంతియుతంగా దమ్మ దీక్ష చేస్తుండడంతో అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు అప్రజాస్వామికంగా వ్యవహరించి బుద్ధుని తల నరికి, తల -మొండెం వేరు చేసిన మతోన్మాదుల్ని గుర్తించి, అరెస్టు చేయడం పక్కన పెట్టి, బుద్ధుని తల నరికిన ఉన్మాదంపై రోడ్డుకు సంబంధం లేకుండా శాంతియుతంగా డాక్టర్ అంబేడ్కర్ విగ్రహం ముందు దీక్ష చేస్తున్న వారిని అరెస్టు చేయడానికి పెద్ద సంఖ్యలో పోలీసులను పంపించడాన్నీ వీరు తప్పు పట్టారు . దీక్షకు నాయకత్వం వహించిన బౌద్ధ ఉపాసకులు పీటీయం శివప్రసాద్ ను వెంటనే అరెస్టు చేసి, దీక్ష శిభిరం ధ్వంసం చెయ్యమని ఆదేశాలు ఇవ్వడం దీంతో రెచ్చిపోయిన పోలీసులు శివప్రసాద్ గారిని రిక్వెస్ట్ మీద వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు పిలిపించి, సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకూ ఎస్పై ఛాంబర్ లో నిర్బంధించి శివప్రసాద్ పట్ల దురుసుగా ప్రవర్తించగా ఆయన అస్వస్థతకు లోనై గుండెపోటు రావడంతో కనికరం కూడా లేకుండా వారిపై ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాలతో పోలీసులు అక్రమ కేసులు నమోదు చేయడం అప్రజాస్వామీక చర్య అని వీరు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇటీవల పిటిఎం శివప్రసాద్ కోలార్ ఆసుపత్రి లో హార్ట్ సర్జరీ చేసుకున్నారు.శివ ప్రసాద్ అనారోగ్య సమస్యకు పోలీసు డిపార్ట్మెంట్ నైతిక బాధ్యత వహించి ప్రజా ఉద్యమకారులపై అక్రమంగా బనాయించిన కేసులను



ఎత్తివేయాలని వీరు కోరారు. అన్నమయ్య జిల్లాలో ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పౌర హక్కుల్ని గాలికొదిలేసి, తన సొంత రాజ్యాంగం అమలు చేస్తున్నారని ,ఏ జిల్లాలోనూ లేని అప్రజాస్వామిక విధానాలు ఇక్కడ అమలు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుండడంతో ఎస్పీ అమలు చేస్తున్న అప్రజాస్వామిక విధానాలను ప్రశ్నించినందుకు దళితులపై ఆయన ఆగ్రహం పెంచుకొని , బౌద్ధ విశ్వాసులపై స్థానిక పోలీసుల ద్వారా తప్పుడు కేసులు కట్టించి భౌతికంగా హింసించిన అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పై అట్రాసిటీ కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని ప్రజా సంఘాలు డిమాండ్ చేశారు. భారతీయ అంబేద్కర్ రాష్ట్ర అధ్యక్షులు ఈనెల 28వ తేదీన మదనపల్లి పట్టణంలో జైల్ భరో కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి వీసీకే పార్టీ జాతీయ అధ్యక్షులు పార్లమెంట్ సభ్యులు తోల్ తిరుమా వలవన్ తో పాటు తెలంగాణ ,కర్ణాటక ,తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లోని ఇండియా కూటమి మంత్రులు, ఎంపీలు హాజరవుతున్నారని కావున జిల్లాలోని ప్రజాస్వామిక వాదులు , బహుజన వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు ఈ కార్యక్రమంలో బాస్ రాష్ట్ర నాయకులు నాగరాజు, కాంగ్రెస్ పార్టీ కుప్పం మండలం అధ్యక్షులు మన స్వామి, స్వేరో రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగార్జున, బాస్ జిల్లా నాయకులు వినోద్, జిల్లా నాయకులు శంకరప్ప, నియోజకవర్గ నాయకులు ఎల్లప్ప, పలమనేరు నియోజకవర్గం నాయకులు గోపి, మండల నాయకులు సురేష్, నాగభూషణం, వీకోట వైసిపి యూత్ నాయకులు కిషోర్, చంద్రప్ప, తిమ్మరాజులు, మంజు, ప్రజా సంఘాలు అఖిలపక్ష నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనారు

# సుపరిపాలనకు చిరునామా టిడిపి ప్రభుత్వం

**కుప్పం జూలై 15/(ఎల్లో సింగం)**

రాష్ట్రంలో సుపరిపాలన అందించడం కేవలం టిడిపి ప్రభుత్వానికే సాధ్యమని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబు తెలిపారు. మంగళవారం ఆయన కుప్పం పట్టణ పరిధిలోని 3వ వార్డు చెల్లప్పకోటాలు ప్రాంతంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన ఇంటింటికి వెళుతూ, ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో టిడిపి ప్రభుత్వం సంవత్సర కాలంగా అందిస్తున్న పాలనపై ప్రజాభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు. అలాగే కూటమి ప్రభుత్వం తరఫున రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి గురించి, ప్రజలకు అందుతున్న సంక్షేమం గురించి సవివరంగా తెలియజేశారు. ప్రధానంగా స్వర్ణ కుప్పం సాధనకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ప్రజలందరి సహకారంతో ప్రణాళికా బద్ధంగా స్వర్ణకుప్పం సాధనకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కడ సలహా కమిటీ సభ్యులు సతీష్, 11 క్లస్టర్ ఇంచార్జి కన్నన్, నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు వెంకటరమణబాబు, రాజారామ్, నాయకులు బి ఎం కె



రవిచంద్రబాబు, సోము, కదిరప్ప, బాలాజీ, మల్లి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో పారిశుద్ధ్య పనులు

**కుప్పం జూలై 15/(ఏలో సింగం)**

కుప్పం పట్టణం కొత్తపేట ఫిషర్ మెన్ కాలనీ పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పారిశుద్ధ్య పనులను మాజీ ఎంపిటిసి కృష్ణన్, 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్ లు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థలలోని సమస్యలను తెలుసుకొని, వాటిని పరిష్కరించాలన్న సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఆత్మీయ సమావేశానికి పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఈ పిలుపు మేరకు గత కొద్ది రోజులకు ముందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గ కేంద్రంలోని ఫిషర్ మెన్ కాలనీలో జరిగిన ఆత్మీయ సమావేశంలో వారు పాల్గొన్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాఠశాల సమస్యలను తమ దృష్టికి తీసుకు వచ్చినట్టు తెలిపారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలన్న ఉద్దేశంతో పాఠశాల ఆవరణలో డోజర్ వాహనాన్ని ఉపయోగించి పారిశుద్ధ్య పనులను నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక యూనిట్ ఇన్చార్జీలు మణి, నభి, కో ఇంచార్జి వేలు, టిడిపి నాయకులు ఆర్ముగం పాఠశాల ఉపాధ్యాయ బృందంతో పాఠశాల అభివృద్ధి పై చర్చించారు. పాఠశాల సమస్యలను ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం, టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబుల



సహకారంతో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పాఠశాల అభివృద్ధికి సహకరిస్తామని తెలిపారు.

# డాక్టర్ జగన్మోహన్ కు డిఐఓ గా అదనపు బాధ్యతలు



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి**

డాక్టర్ టి. జగన్మోహనరావు జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారిగా అదనపు బాధ్యతలు చేపట్టారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు మంగళవారం ఆయనకు అందజేశారు. ప్రస్తుతం డాక్టర్ జగన్మోహనరావు ఆర్బిఎస్కె%ఽ%ఎన్సీడీ జిల్లా ప్రోగ్రాం అధికారిగా కొనసాగుతున్నారు. గత నెల డిఐఓ ఉద్యోగ విరమణ పొందిన తర్వాత ఆ పోస్ట్ ఖాళీగా ఉన్నందున గతంలో డిఐఓ ఇంచార్జిగా జిల్లాలో టీకా కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించిన అనుభవం ఉన్న డాక్టర్ జగన్మోహన్ కు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇదివరకు ఆయన జిల్లా మలేరియా అధికారి, డిప్యూటీ డిఎంహెచ్ఓ ఇంచార్జిగా కూడా జిల్లాలో చేసియున్నారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ ఆయనకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంటెంట్ కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కేశ ఖండంశాలలో అమ్మవారికి పూజలు చేస్తున్న శీనా నాయక్

**విజయవాడ, ఎల్లో సింగం ప్రతినిధి**

దుర్గమ్మ వారి సన్నిధిలో కేశఖండనశాల విభాగంలో విధులు నిర్వహించే నాయి బ్రాహ్మణ కుటుంబాలు మంగళవారం ఉదయం అమ్మవారికి సారి సమర్పించారు .ముందుగా ఆలయ కార్యనిర్వహణాధికారి వి కె శీనా నాయక్, కేశఖండన విభాగంలో అమ్మవారికి పూజలు చేశారు.

# సూరంపాలెం రిజర్వాయర్ నుండి నీరుని విడుదల చేసిన ఎమ్మెల్యేలు రంపచోడవరం

## ఎమ్మెల్యే మిరియాల శిరీష విజయ భాస్కర్, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ





**రంపచోడవరం జూలై 15 (ఎల్లో సింగం ప్రతినిధి):** అల్లూరి జిల్లా, రంపచోడవరం నియోజకవర్గ గౌరవ ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష దేవి గారు గంగవరం మండలం సూరంపాలెం గ్రామంలో "సుపరిపాలనలో - తొలి అడుగు ఇంటింటి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.. ముందుగా రంపచోడవరం నియోజకవర్గ గౌరవ ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష దేవి గారు, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ గార్లు అల్లూరి జిల్లా, గంగవరం మండలంలోని సూరంపాలెం రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేయడం. ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే శిరీష దేవి గారు మాట్లాడుతూ ఈ రిజర్వాయర్ 7.055 మిలియన్ క్యూబిక్ మీటర్లు (249.15 మిలియన్ క్యూబిక్ అడుగులు) నీటిని నిల్వ చేయబడుతుందని పేర్కొన్నారు.ఈ పథకంలో 682.5 మీటర్ల మట్టికట్ట మరియు 48.25 మీటర్ల పొడవు గల స్పిల్‌వే ఉన్నాయి, ఇందులో గరిష్ట వరద ప్రవాహం 996 క్యూమెక్‌లను విడుదల చేయడానికి, మట్టికట్టకు ఎడమ వైపున ఉన్న హెడ్ స్లూయిస్ ప్రధాన కాలువలోకి 164 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తుందని చెప్పారు.38.121 కి.మీ. పొడవు గల ప్రధాన కాలువ ద్వారా గంగవరం మండలం, గోకవరం మరియు కొరుకొండ మండలాల్లోని 11931 ఎకరాల స్థానిక ఆయకట్టుకు నీటిపారుదల సౌకర్యాలను అందిస్తుంది, అంతేకాకుండా ప్రధాన కాలువ వెంట ఉన్న 20 గ్రామాలకు తాగునీటిని అందిస్తుంది.మొత్తం 11931 ఎకరాల ఆయకట్టులో, 3505.45 ఎకరాలు అల్లూరి సీతారామరాజు జిల్లాలోని గంగవరం (మండలం) గిరిజన ప్రాంతాల్లో ఉంది, మరియు 8425.88 ఎకరాలు తూర్పు గోదావరి జిల్లాలోని గోకవరం మండలం మరియు కొరుకొండ మండలంయొక్క మెట్ట ప్రాంతాల్లో ఉన్నట్లు గోదావరి జిల్లాలోని గోకవరం మండలం మరియు కొరుకొండ మండలంయొక్క మెట్ట ప్రాంతాల్లో ఉన్నట్లు తెలిపారు..ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే శిరీష దేవి గారు, కూటమి పార్టీల శ్రేణులతో సూరంపాలెం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. గ్రామస్తులు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు మాకు బాధ్యతగా ఉన్నాయని, కూటమి ప్రభుత్వం మంచిగా పాలిస్తుందని, ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబునాయుడు గారి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథం లో ముందుకు సాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, ఇరిగేషన్ అధికారులు, గంగవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాము అర్జున్, కార్యదర్శి డి భాను ప్రకాష్, కనిగిరి రాంబాబు, తీగల ప్రభ, బిజెపి మండల అధ్యక్షులు నీలాలమ్మ, ఎన్ శ్రీను, డి రాంబాబు, పి వీరబాబు, సత్యవేణి, ఆదినారాయణ, వెంకట రెడ్డి, సొసైటీ సభ్యులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు..

## ఎమ్మెల్యే బేబీనాయన ను మర్యాదపూర్వకంగా కలిసిన ఇరిగేషన్ శాఖ అధికారులు





**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి :** బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన ను మంగళవారం బొబ్బిలి కోటలో రాష్ట్ర ఇరిగేషన్ ఈఈ త్రిమూర్తులు మరియు సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా నీటిపారుదల శాఖకు సంబంధించి సుమా రు 1050 స్కీముల కు గాను మరియు , 10 సంవత్సరాల ఓ ఎమ్ లకు నిధులు కేటాయించేందుకు రూ5,600 కోట్లకు ప్రతిపాదనలు పంపి నట్లు తెలిపారు.ఈ యొక్క నిధుల ద్వా రా 1050 స్కీముల ను పునఃప్రారంభించి రైతులకు సాగు నీరు అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నా రు.త్వరలోనే ఈ ప్రతిపాదనలకు సంబంధించిన నిధులు మంజూరు అవుతాయని ఎమ్మెల్యే బేబినాయ న తెలియజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అ న్ని జిల్లాల మంత్రు లకు, ఎంపీ లకు, ఎమ్మెల్యే లకు తెలియపరచాలని తమకు ఆదేశాలు ఇచ్చినట్లు ఎమ్మెల్యే బేబినాయన వారు తెలిపారు.ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే బేబి నాయన బొబ్బిలి నియోజకవర్గానికి సంబంధించి లోచర్ల మరియు రాముడువలస ఎత్తిపోతల పథకాలు గురించి గతంలో అసెంబ్లీలో ప్రస్తావిం చినట్లు గుర్తుచేసా రు,వాటికి ఇప్పుడు ప్రభుత్వ సహకారం తో నిధులు మంజూ రు చేసేవిధంగా కృషి చేస్తామని అధికారు లు తెలిపారు.

# సి మౌత్ విధ్వంసంపై విచారణ... నత్తనడక

**- కలెక్టర్ ఉత్తర్వులు పాటించని విచారణ కమిటీ**

**-144 అమలులో ఉన్నప్పటికీ రోడ్డు నిర్మాణం**

**-అధికారుల నిర్లక్ష్యంపై మత్స్యకారుల ఆగ్రహం**



**(15 జులై బాపట్ల ఎల్లో సింగం ప్రతినిధి )** ఈపురుపాలెం స్ట్రైట్ కట్ సముద్ర ముఖద్వారం విధ్వంసం పై నెల రోజులలో విచారణ జరిపి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి జారీ చేసిన ఆదేశాలను అమలు చేయడంలో విచారణ కమిటీ వైఫల్యం పై స్థానిక మత్స్యకారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 144 సెక్షన్ అమలులో ఉన్నప్పటికీ రెవిన్యూ పోలీస్ అధికారుల సహకారంతో పోస్టల్ రెగ్యులేషన్ జోన్ నిబంధనలను ఉల్లంఘించి సముద్ర అలల రేఖకు (హైటైడ్ లైన్) 200 మీటర్ల పరిధిలోని వివాదాస్పద భూమి నో డెవలప్మెంట్ జోన్ లో గతంలో ప్రారంభించిన రోడ్డు నిర్మాణం పనులు యధావిధిగా కొనసాగిస్తున్న బుర్ల వెంకటరావుకు రెవెన్యూ, పోలీసు అధికారులు సహకరించడం వల్ల సముద్రంలోనికి రోడ్డు నిర్మాణం పూర్తి చేసినట్లు మత్స్యకారుల ఆరోపిస్తున్నారు. మంగళవారం ఉదయం విచారణ కమిటీ ఆధ్వర్యంలో ఇరిగేషన్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, రెవిన్యూ, సర్వే ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్, ఫిషరీస్, పంచాయతీరాజ్ శాఖల అధికారుల సమక్షంలో సముద్ర అలల రేఖ నుండి 200 మీటర్లు కొలతలు నిర్వహించ పాలసీ ఉన్నప్పటికీ అధికారుల సమన్వయ లోపం నిర్లక్ష్యం కారణంగా బుధవారానికి వాయిదా వేయడంతో వివిధ మత్స్యకార గ్రామాల పెద్దలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బుర్ల వెంకట్రావు అక్రమంగా నిర్మించిన రిసార్ట్స్ భవనాలకు రక్షణ కల్పించడమే తమ విధిగా ప్రభుత్వ యంత్రాంగం పనిచేస్తుందని మత్స్యకార యువకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ విచారణ కమిటీని నియమించి 20 రోజులు గడిచిన ఈరోజు వరకు ఎటువంటి పురోగతి లేదని మత్స్యకార గ్రామాల పెద్దలు ఆరోపిస్తున్నారు. సముద్ర ముఖద్వారం ఎల్ ఆకారపు పూర్వ కాలువను పునరుద్ధరిస్తామన్న అధికారులు కాలయాపన చేస్తూ రిసార్ట్స్ యాజమాన్యానికి



సహకరిస్తున్నారని అనుమానాలను వారు వ్యక్తం చేస్తున్నారు.విచారణ కమిటీ రాక కోసం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఎదురుచూసిన స్థానిక మత్స్యకారులు అధికారులు అందుబాటులో లేరనే విషయం తెలియడంతో అసహనంతో వెనుతిరిగారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార గ్రామాల పెద్దలు ఎర్రి పిల్లి రమణ, చొక్కా రాంబాబు, కనకరాజు, సున్నపు పోలయ్య, ప్రజా సంఘాల నాయకులు శీలం రవికుమార్, ఊటుకూరు వెంకటేశ్వర్లు, అచ్యుతుని బాబురావు, మత్స్యకార యువకులు పాల్గొన్నారు.

# కూటమి పాలనతో ఇంటింటా ప్రజలు సంతోషంగా ఉన్నారు

# రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

**రంపచోడవరం జులై 15(ఎల్లో సింగం ప్రతినిధి):**

అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం హుకుంపేట పంచాయతీ డాలుగుమ్మడి గ్రామంలో మండల ప్రధాన కార్యదర్శి సిర్గం సూర్యకాంతం ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ముఖ్యతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ టీడీపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను అందచేసి స్థానికంగా నెలకొన్న సమస్యలు అడిగి తెలుసుకున్నరు పింఛన్లు, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు తదితర పథకాలపై అడిగి తెలుసుకున్నారు. ఏడాదిలో ఏపీ ప్రభుత్వం సాధించిన విజయాలు.. రాబోయే కాలంలో చేయాల్సిన కార్యక్రమాలను ప్రజలకు వివరించి. ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ జగన్ లాంటి వ్యక్తి ముఖ్యమంత్రికి అనర్హుడన్నారు. గత ఐదేళ్లు తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చొని అప్పుడప్పుడా బయటకు వచ్చినా పరదాలు కట్టించిన ఘనుడు అని విమర్శించారు. తల్లికి వందనం పేరుతో ఎంతమంది ఉంటే అంతమందికి పథకాన్ని వర్తింపచేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని చెప్పారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సాకారం కాబోతున్నట్టు తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు ఈనెలలో సాయం చేయనున్నట్టు చెప్పారు. అధికారంలోకి రాగానే చెప్పిన విధంగా పింఛన్‌ను రూ.4 వేలకు పెంచి మాట నిలబెట్టుకున్న సీఎం అని తెలియజేయాలన్నారు. రాజమండ్రి సిటీ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామన్నారు. నాడు రోడ్లపై వెళ్లాలంటే నరకయాతన పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం సుఖంగా వెళ్లే పరిస్థితికి ప్రజా ప్రభుత్వం తీసుకువస్తుందన్నారు. ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలన్నదే చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ లక్ష్యమని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని అవన్నీ కూడా ప్రజల ఆలోచనలకు... వారి అవసరాలకు తగ్గట్టుగానే అభివృద్ధి పనులన్నీ జరుగుతున్నాయన్నారు.

ఐదేళ్ల వైసీపీ పాలనలో జరగని సంక్షేమం, అభివృద్ధిని ఏడాది కాలంలో సీఎం చంద్రబాబు నాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం చేసి చూపిందని తెలిపారు. తల్లికి వందనం పథకంలో చదువుకునే పిల్లలు ఎందరున్నా వారందరికీ డబ్బులు తల్లుల ఖాతాలో వేసినా సిగ్గు లేకుండా వైసీపీ నాయకులు తాము ఇచ్చినంత మందికి కూటమి ప్రభుత్వం ఇవ్వలేదని చెప్పడం హాస్యాస్పదమన్నారు. జగన్ నవరత్నాలు పేరిట రాష్ట్ర ప్రజలను వంచించాడన్నారు. ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి అమ్మ ఒడి అని చెప్పి కేవలం ఒక్కరికే అందజేసి మోసం చేశారన్నారు. కూటమి ప్రభుత్వంలో తల్లికి వందనం ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే అంతమందికి డబ్బులు అందజేశామన్నారు. 4వేలకు ఫించనును ఒకే సారి పెంచారన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం పథకాలపై ప్రజలు సంతృప్తిగా ఉన్నట్లు తెలిపారు. అలాగే అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు



అందించడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యంగా పెట్టుకున్నారని ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలందరికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు .ఏడాది పాలనలో సూపర్‌సిక్స్‌లో ఇప్పటికే కొన్ని హామీలు అమలయ్యాయని, త్వరలోనే మరికొన్ని హామీలు అమలు కానున్నాయని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సిర్గం సూర్యకాంతం, బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, రాష్ట్ర ఆర్గనైజషన్ సెక్రటరీ సాగర సుబ్బారావు,దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, అండీభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, ఎంపీటీసీ కొమ్మ రమ, బి బొడ్డపుట్ సర్పంచ్ పాడి బాలన్న, మాజీ సర్పంచ్ కొర్ర వాసుదేవారావు మాజీ బ్యాంకు డైరెక్టర్ టమికె నూకరాజు, క్లస్టర్ ఇంచార్జి త్రినాధ్, మాజీ సర్పంచ్ కూడ వెంకటరావు,అరకు పార్లమెంట్ మహిళ ప్రధాన కార్యదర్శి సాగర సత్యవతి, మహిళా నాయకులు కిముడు మహేశ్వరీ,వార్డు మెంబర్ నాగరాజు, వెంకట్,టీడీపీ మండల యువత అధ్యక్షులు కామేశ్వర్రావు, టీడీపీ నాయకులు కామేష్,రాజు, తదితరులు పాల్గొన్నారు

## ఏపీ ఎంఎఫ్ తిరుపతి ఉపాధ్యక్షుడు జయ కుమార్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన తిరుపతి ప్రెస్ క్లబ్ కార్య వర్గం సభ్యులు

**తిరుపతి జూలై 15/ఎల్లో సింగం**

ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ తిరుపతి ఉపాధ్యక్షులు జయ కుమార్ జన్మదిన వేడుకలు స్థానిక తిరుపతి ప్రెస్ క్లబ్లో మంగళవారం ఉదయం 11 గంటలకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కలుపల్లి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ వార్త రిపోర్టర్ జయశంకర్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుతూ తిరుచానూరు అమ్మవారి దీవెనలు నిండు నూరేళ్లు ఉండాలని కోరుతున్నాను అని ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు శివమూర్తి ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు శివమూర్తి శాలువాతో సన్మానించడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమంలో జిల్లా ఏపీ ఎంఎఫ్ జిల్లా జాయింట్ సెక్రటరీ జి ముని చంద్రారెడ్డి, నాగరాజు ,తనుస్క జ్యూలరీ ఎండి త్యాగరాజ్



జయశంకర్ ను శాలువాతో సన్మానం చేసి తమ సిబ్బందితో కేక్ కట్ చేసి జయశంకర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ని కలిసిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర...



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి :**

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ను ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర కలిసి పార్వతీపురం నియోజకవర్గంలో గల పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. పార్వతీపురంలో నిర్మాణంలో ఉన్న మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని తొందరగా పూర్తి చేయాలని, ఆశా వర్కర్లను అదనంగా నియమించడం, పీహెచ్ సీలో ఖాళీగా ఉన్న వైద్యులు, సిబ్బందిని నియామకం చేయడం గురించి మంత్రికి ఎమ్మెల్యే వివరించారు. జనాభా దామాషా ప్రకారం కాకుండా గిరిజనులు ఎక్కువ గా ఉన్నందున పార్వ తీపురం నియోజకవ ర్గానికి అదనపు సిబ్బందిని నియమిం చి సమస్యలను పరి ష్కరించాలని మంత్రి కి ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర విజ్ఞప్తి చేశారు.

## అడ్డతీగల మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సొసైటీ)చైర్మన్గా బూర్లె హరిబాబు

**రంపచోడవరం(అడ్డతీగల) జూలై 15 (ఎల్లో సింగం ప్రతినిధి):**



ఈయన ఇప్పటివరకు అరకు పార్లమెంటరీ సమన్వయ కమిటీ మెంబర్గా మరియు రంపచోడవరం నియోజవర్గం ఫైవ్ మాన్ కమిటీ మెంబర్గా పార్టీకి ఎంతో కృషి చేశారని ఆయన కృషికి తెలుగుదేశం పార్టీ గుర్తించి ఆయనకి ఈ పదవి ఇవ్వడం జరిగిందని ఈ పదవి రావడానికి తోడ్పడిన రంపచోడవరం నియోజక వర్గం ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష దేవి గారికి మరియు తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయభాస్కర్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ అడ్డతీగల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అడ్డతీగల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో ఎడ్ల శ్రీనివాస్, క్లస్టర్ ఇంచార్జ్ గుంజిగడ్డ ఏసు, అడ్డతీగల ప్రభుత్వం కాలేజీ చైర్మన్ చెక్క వీరలక్ష్మి,వీరారెడ్డి, వేగిరాజు, నాగేశ్వరావు అడ్డతీల మండలం జనసేన పార్టీ నాయకులు కుప్పాల జయరాం, పొడుగు సాయి,అప్పాజీ,వెంకటేష్,వెంకన్న, దాదా మరియు తదితరులు పాల్గొన్నారు

## సాగునీరు విడుదలపై జల వనరుల శాఖ అధికారులతో సమీక్ష

**మచిలీపట్నం, ఎల్లో సింగం ప్రతినిధి :**

జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జల వనరుల శాఖ ఇంజనీర్లను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో వంట కాలువలకు సాగునీరు విడుదలపై జల వనరుల శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జలవనరుల శాఖ ఇంజనీర్లు రేఖాచిత్రపటం ద్వారా సాగునీరు విడుదలపై జిల్లా కలెక్టర్కు వివరించారు. రైవస్ కాలువకు 5200 క్యూసెక్కులు, బందరు కాలువకు 3000 క్యూసెక్కులు, ఏలూరు కాలువకు 1500 క్యూసెక్కులు సాగునీటిని విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జల వనరుల శాఖ ఎస్ ఈ ఆర్ మోహన్ రావు, ఈఈ లు ఆంజనేయ ప్రసాదు, రవికిరణ్, పలువురు డి ఇ లు, ఏఈ లు పాల్గొన్నారు.

# పార్టీలో కష్టపడినా వారికి పార్టీలో సమూచిత స్థానం రివ్యూ మీటింగ్లో

## రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

**రంపచోడవరం జూలై 15 ఎల్లో సింగంప్రతినిధి**

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రం పాడేరు అసంబ్లీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో జరిగిన క్లస్టర్ యూనిట్ ఇంచార్జి బూత్ ఇంచార్జిలు టీడీపీ మండల నాయకులు ప్రధాన కార్యదర్శుల సూపరిపాలన తొలిఅడుగు కార్యక్రమాన్ని సమర్థవంతంగా పూర్తి చేయాలనీ రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ దిశా నిర్దేశం చేసారు ఈ సందర్బంగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ టీడీపీ నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ పార్టీలో కష్టపడినా ప్రతిఒక్కరికి పార్టీ అధిష్టానం సమూచిత స్థానం కల్పిస్తుందని టీడీపీ కూటమి ప్రభుత్వం గెలిచి ఏడాది పూర్తి అయినా సందర్బంగా ఎన్నికలో ఇచ్చిన హామీలు సూపర్ సిక్స్ పధకాలు రాష్ట్ర కూటమి అమలు చేస్తున్న తీరును ప్రతి ఒక్క కుటుంబంలో కలిసి వివరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి, నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు సూపరిపాలన తొలిఅడుగు కార్యక్రమం ప్రతి ఒక్కరు చేయాలనీ రాష్ట్రంలో పాడేరు నియోజకవర్గంలో సూపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో వెనకబడి ఉందని దీన్ని గమనించి సూపరిపాలన తొలి అడుగు కార్యక్రమం వేగవంతం చేయాలనీ రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రవణ్ కుమార్ దిశా నిర్దేశం చేసారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు క్లస్టర్ ఇంచార్జులు, యూనిట్ ఇంచార్జులు బూత్ ఇంచార్జులు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# దేవీపట్నం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి

## సీపీఎం డిమాండ్






**దేవీపట్నం జులై15( ఎల్లో సింగం ప్రతినిధి):**

దేవీపట్నం మండలంలో ఉన్నా నిర్వాసితుల సమస్యలు పరిష్కారం కొరకు సీపీఎం ఆధ్వర్యంలో కారం.సోమరాజు,నడిపూడి. వెంకటరెడ్డి అధ్యక్షతన మంటూరు కాలనీ లో సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సు కి సీపీఎం జిల్లా కార్యదర్శి బొప్పెన.కిరణ్ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోత.రామారావు లు ముఖ్య అతిధులుగా హాజరు కావటం జరిగింది.ఈ సందర్బంగా పార్టీ జిల్లా కార్యదర్శి బొప్పెన.కిరణ్ మాట్లాడుతూ దేవీపట్నం నిర్వాసితుల విషయంలో ప్రభుత్వం చాలా నిర్లక్ష్యం వహిస్తుందని,కాపర్ డామ్ కట్టి ఎటువంటి పరిహారాలు పూర్తిగా ఇవ్వకుండా గ్రామాలు వాళ్ళకి వాళ్ళుగా కాళీ చేసే విదంగా ప్రభుత్వం,ప్రభుత్వ అధికారులు వ్యవహారించారాని, దేవీపట్నంలో ఉన్నా నిర్వాసితులకు పూర్తి స్థాయిలో ప్యాకేజి గాని, భూ నష్ట పరిహారం గాని ఇప్పటి వరకు చెల్లించలేదని అన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం నిర్వాసితులు అందరూ సీపీఎం ఆధ్వర్యంలో చేసే ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపు నీచ్చారు. గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోత.రామారావు మాట్లాడుతూ చట్ట ప్రకారం నిర్వాసితులకు అన్ని కల్పించిన తరువాతనే గ్రామాలు కాళీ చేయించాలని దేవీపట్నం నిర్వాసితులకు మాత్రం ప్రభుత్వం ఏమీ కల్పించకుండా గోదాట్లో ముంచాలని చూసిందని ఆయన విమర్శించారు. 2013,భూ సేకరణ చట్ట ప్రకారం వారికి రావాల్సిన భూ నష్ట పరిహారం, 18,సంజూ నిండిన యువతకు ప్యాకేజి, పునరావాసం తక్షణమే కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిస్కారానికై దేవీపట్నం నిర్వాసితులు అందరూ ఐకమత్యంతో పోరాటల్లో పాల్గొని నిర్వాసితుల సమస్యలు పరిష్కారం చేసుకోవాలని మీ పోరాటాలకి గిరిజన సంఘం, సీపీఎం పార్టీ నిరంతరం మీకు అండగా ఉంటాయని వారు పిలుపు నీచ్చారు

ఈ సదస్సు కార్యక్రమం లో 14,గ్రామాల నిర్వాసితులు సుమారు 200మంది పాల్గొనటం జరిగింది.

# గోవా గవర్నర్ గా నియమితులైన అశోక్ గజపతి రాజుకు ఎమ్మెల్యే విజయ్ చంద్ర శుభాకాంక్షలు..



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి :**

గోవా గవర్నర్ గా నియమితులైన మాజీ కేంద్రమంత్రి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకు లు పూసపాటి అశోక్ గజపతి రాజు కు ఎమ్మెల్యే బోనెల విజ యేస్ చంద్ర శుభాకాం క్షలు తెలియజేశారు. మంగళవారం ఉదయం విజయనగ రంలోని అశోక్ బంగ ళాలో అశోక్ గజపతి రాజు ను కలిసి పూల బొకే అందజేసి శాలు వాతో సత్కరించి అభినందనలు తెలి యజేశారు.ఈ సం దర్భంగా ఎమ్మెల్యే విజయ్ చంద్ర మాట్లా డుతూ ఉత్తరాంధ్ర రాజకీయ దురంధరు డు,అజాతశత్రువు, ఎలాంటి ఆరోపణలు లేని అశోక్ గజపతి రాజు కు గోవా గవర్న ర్ గా నియమితుల వ్వడం ఉత్తరాంధ్ర ప్రజల అదృష్టమని పేర్కొన్నారు. నిజాయితీకి నిలువుటద్దం, అభివృద్ధికి మారుపేరుగా నిలిచే అశోక్ గజపతిరాజు కి స్థాయికి తగ్గ పదవి లభించిందని ఈ పద విలో ఆయన గొప్ప గా రాణించాలని మనస్ఫూర్తిగా కోరు కుంటున్నట్లు వెల్ల డించారు.

# విఆర్పి కొమ్మ సింహాచలం మరణం చిరస్మరణీయం,ప్రధమ వర్ధంతిలో నివాళి అర్పించిన: రాష్ట్రా జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్





**రంపచోడవరం జూన్ 15 (ఎల్లో సింగం ప్రతినిధి):**

అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం డాలుగుమ్మడి గ్రామంలో హుకుంపేట విఆర్పీ కొమ్మ సింహాచలం ప్రధమ వర్ధంతి సందర్బంగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ విఆర్పీ కొమ్మ సింహాచలం చిత్రపటానికి ఘన నివాళి అర్పించిన అనంతరం వి ఆర్పీ సింహాచలం కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ వి ఆర్పీ సింహాచలం మరణం చాలా బాధాకరమని ఆయన లేని లోటు తీర్చలేనిదని సింహాచలం పవిత్ర ఆత్మ శాంతి చేకూరాలని ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపి సింహాచలం కుటుంబాన్ని పరామర్శించి ఏ సమస్య ఉన్న అండగా ఉంటానని దైర్యంగా ఉండాలని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ భరోసా ఇచ్చారు జీసీసీ చైర్మన్ వెంట బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు,రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజషన్ సెక్రటరీ సాగర సుబ్బారావు,దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, అండీభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి సిర్గం సూర్యకాంతం,మాజీ సర్పంచులు కొర్ర వాసుదేవారావు, కామేశ్వర్రావు,కూడ వెంకటరావు, క్లస్టర్ ఇంచార్జి త్రినాధ్, మురళి అరకు పార్లమెంట్ మహిళ ప్రధాన కార్యదర్శి సాగర సత్యవతి, మహిళా నాయకులు కిముడు మహేశ్వరీ,టీడీపీ నాయకులు కామేష్ వెంకట్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లకు అప్లై చేసుకోండి.... దేవీపట్నం ఎస్సై కే షరీఫ్



**దేవిపట్నం జూలై 15 (ఎల్లో సింగం ప్రతినిధి):**

అల్లూరి సీతారామరాజు జిల్లాఇందుకూరు పేట గ్రామం లో ఎస్సై షరీఫ్ గారు వాహనాలు తనిఖీ చేయడం జరిగింది. ఎస్ఐకే షరీఫ్ మాట్లాడుతూ అలాగే ప్రతి ఒక్కరికి యువకులకు లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని ఎస్సై షరీఫ్ గారు చెప్పడం జరిగిందిలి యువతి యువకులకు ఆంధ్రప్రదేశ్ రిక్రూట్మెంట్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మరియు అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ 631 పో స్టు పడ్డాయి వాటికీ దరఖాస్తు పెట్టుకోమని చెప్పడం జరిగింది అవసరమైతే మా స్టేషన్లో బుక్స్ ఉన్నాయి యువతీ యువకులు వచ్చి చదువుకొని వెళ్లొచ్చు అని షరీఫ్ గారు చెప్పడం జరిగింది

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in